
హనీబీఎపి

ఆగస్ట్ -డిసెంబర్ 2006

# పల్లెసృజన

సంపుటి 1, సంచిక 2

మరుగున పడిన గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక



నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్

A Voice of Creative Grassroots Innovators and Traditional Knowledge Holders

# 'హనీబీ ఏపి' ప్రగతి

'హనీబీ ఏపి' ఒక స్వచ్ఛంద సంస్థ. హనీబీ నెట్‌వర్క్‌ను ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతం చేయడమే దీని ఉద్దేశ్యం. ఎన్.ఐ.ఎఫ్. సంస్థకు, మారుమూల పల్లెల్లోని గ్రామీణశాస్త్రవేత్తలకు సంధానం చేయడం ఈ హనీబీ ఏపి సంస్థ మూల కార్యక్రమం.

నవంబర్ 2005 లో బ్రిగేడియర్ గణేశం, డా. కె.ఎల్. రావు గారు, శ్రీ పి. చంద్రకాంత శర్మల సంకల్పమే ఈ సంస్థకు జన్మనిచ్చింది. ప్రొఫెసర్ అనిల్ గుప్తా, గారిని ఆదర్శంగా, వారి మహత్తర సృజనాత్మక ఉద్యమాన్ని తెలుగునాట విస్తృతం చేసి, తెలుగు జాతి సృజనాత్మక శక్తిని దేశమంతా చాటి చెప్పాలనే ఆరాటంతో ప్రారంభమైన హనీబీ ఏపి 'ఇంతింతై వటుడింతై......' అన్నట్టుగా పెరుగుతున్నది. స్వచ్ఛందంగా ఎంతోమంది చేతులు కలిపారు. పెద్దలు ఆశీర్వదించారు. అధికారులు చేయూతనిచ్చారు. అధికార, అనధికార సంస్థలు, వ్యక్తులు శాయశక్తులా తోడిచ్చారు. పత్రికలు, టీవీలు తగినంత కవరేజ్‌ని అందించాయి.. అందరి తోడు, శుభాకాంక్షలు ఈ స్వల్పకాలంలో 'హనీబీ' పునాదులను పటిష్టం చేశాయి.

ఇంతవరకు హనీబీఏపి చేపట్టిన , సాధించిన వివిధ కార్యక్రమాలు :

- 26 ఇన్నోవేటర్స్‌ను మన రాష్ట్రంలో వెతికి వెలుగులోకి తేవడం.
- వారి ఆవిష్కరణలను, ఆలోచనలను ఎన్.ఐ.ఎఫ్‌లో రిజిష్టర్ చేయడం.
- ఒక ఇన్నోవేటర్‌కు ఆర్థిక సహాయం చేసి ఉత్పత్తి చేసి తానే అమ్మగలిగే శక్తిని కల్పించడం.
- ఇద్దరు ఇన్నోవేటర్ల ఆవిష్కరణలను పారిశ్రామికవేత్తలకు అందించి, ఆర్థికపరంగా ఒప్పందం కుర్చటం.
- నలుగురు ఇన్నోవేటర్స్‌ను అహమ్మదాబాద్‌లో జరిగిన జాతీయ సెమినార్‌కు పంపడం. వారికి లభించిన ఆదరణ, గౌరవం, సత్కారం తెలుగు ప్రజలకే గర్వకారణం.
- అయిదుగురు ఇన్నోవేటర్లను NAARM లో శిక్షా సంస్థలో వారి ఆవిష్కరణలను ప్రదర్శింప జేయడం.
- వందలకొద్దీ తెలుగు ప్రజలతో టెలిఫోన్‌లో హనీబీ గురించి చర్చించడం.
- 'వెలుగు', RIAD, EGS, NAARM, NIT, WASSAN, CSA, CWS లాంటి సంస్థలతో కలసి పనిచేయడం.
- గ్రామ ప్రజల సృజనాత్మక ఆవిష్కరణలపై రిసర్చ్ చేస్తున్న వారికి సహకరించడం.
- 5వ జాతీయ ద్వైవార్షిక గ్రామాల్లోని ఆవిష్కరణలకు, సాంప్రదాయ విజ్ఞాన శోధనకు జరిగే పోటీల గురించి పదివేల కరపత్రాలను రాష్ట్రమంతటా పంచడం.
- గ్రామీణ ఇన్నోవేటర్లకు ఉచిత సాంకేతిక మార్గదర్శకత్వానికి ముందుకు వచ్చిన ఎన్.ఐ.టి. వరంగల్‌తో సంధానం. లాభపడిన అయిదుగురు తెలుగు ఇన్నోవేటర్లు.
- General Electric, India Innovation Centre, సికింద్రాబాద్‌లో ముగ్గురు ఇన్నోవేటర్ల ప్రదర్శన.
- 'పల్లె సృజన' మూడవ సంచికను సకాలంలో తెలుగు ప్రజలకు అందజేయడం.
- పారిశ్రామికవేత్తలు, అనధికార సంస్థలతో రాష్ట్ర ఉన్నతాధికారులు పద్మశ్రీ అనిల్ గుప్తా సమక్షంలో 12 మంది తెలుగు ఇన్నోవేటర్ల ఆవిష్కరణల ప్రదర్శన.
- ఒక ఆవిష్కరణ విస్తారానికి, టెస్టింగ్‌కు, టి.ఇ.పి.పి. ద్వారా నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం.

ఈ స్థాయికి రావడానికి సంపూర్తిగా సహకరించిన ప్రొఫెసర్ అనిల్ గుప్తా గారికి, ఎన్.ఐ.ఎఫ్. అహమ్మదాబాద్ సంస్థలోని ప్రతి ఒక్కరికి, పాత్రికేయులకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు, సృజనాత్మకులైన తెలుగు ప్రజలకు హనీబీ కృతజ్ఞతలు.

**మా కలలు :**

- ఆరవ ద్వైవార్షిక పోటీలకు వేయి ఎంట్రీలను ఆంధ్రప్రదేశ్ నుండి పంపడం.
- కనీసం నలుగురు తెలుగు గ్రామీణఆవిష్కర్తలకు రాష్ట్రపతి బహుమతులు రావాలని మనసారా ఆశించడం.

మా కలలు నిజం కావాలంటే మీ సహకారం కావాలి – ప్రోత్సహించండి – పాల్గొనండి – ఆవిష్కరించండి.

– **బ్రిగేడియర్ గణేశం,** కో–ఆర్డినేటర్,
హనీబీ ఏపి, ఫోన్ :040–27118555



# పల్లెసృజన

సంపుటి-1 సంచిక - 2 ఆగస్టు - అక్టోబర్ 2006

**సంపాదకవర్గం**

సంపాదకులు :
**డా. కె.ఎల్. రావు**

ఉప సంపాదకులు :
**శ్రీమతి ఆర్. రాగస్వాతి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త**
**శ్రీ పి. చంద్రకాంత్ శర్మ**
**డా. గీర్వాణి**
**డా. వై.వి. రావ్**
**శ్రీమతి యం. ఉదయ**
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం**

డి.టి.పి. & డిజైనింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
ఫోన్ : 040-30627739
సెల్ : 93913 75655, 92468 20655
E-mail : narendragrafix@gmail.com

ఎడిటోరియల్ అడ్రస్ :
పల్లెసృజన -శ్రీమతి పి. అరుణ
102, వాయుపురి, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27118555
E-mail : honeybeeap@gmail.com

## ఈ సంచికలో...

❖ దోమల నిర్మూలనలో కారాకొల్లు గ్రామ యువకుల విశేష కృషి 3
❖ 'బ్రహ్మం' సృష్టి - గ్యాస్ సహాయంతో ఇస్త్రీ పెట్టె 6
❖ గ్రామీణ సృజనాత్మకకు వేదికగా తెలుగునాట ప్రవేశించిన'హనీబీఏపి' 7
❖ పరిశోధన / శోధన 8
❖ కొబ్బరికాయ నారను తీసే యంత్రం 9
❖ భూటాన్ శోధయాత్ర 12
❖ మన తెలుగు 'ఇన్నోవేటర్స్' 14
❖ వరిలో 'తెల్లపురుగు' నాశనకారి కొడిశె 15
❖ స్ఫూర్తి దాయక మహిళ గంగాబెన్ 16
❖ మబ్బుచాటు ప్రభ - గ్రామీణ ప్రతిభ 18
❖ కొబ్బరిచెట్టు మెట్లు 19
❖ అవరోధాలను దాటి... 20
❖ అలవిగాని కలుపు మొక్కనుండి అందమైన తడికెలు 22
❖ మీకు తెలుసా? 23
❖ నల్లమల నుండి అహమ్మదాబాద్ దిశగా 25
❖ స్పందన 26

**కవర్ లోపలి పేజీల్లో :**

హనీబీఏపి ప్రగతి
తెలుగు ఇన్నోవేటర్లు

## Honey Bee Regional Collaborators & Publications

**Honey Bee C/o Prof. Anil Gupta**
Indian Institute of Management
Vastrapur, Ahmedabad - 380 015.
Gujarat, India. Ph.: 91-79-26324927, Fax : 91-79-26307341
E-mail : honeybee@sristi.org. http://www.sristi.org

**Aama Akha Pakha (Oriya)**
**Dr. Balaram Sahu,**
3R BP 5/2, BP Colony, Unit-8,
Bhubaneswar-751 012.Orissa.
E-mail : balaram_sahu@hotmail.com

**Hittalagida (Kannada)**
**Dr. T.N. Prakash**
Department of Agricultural Economics,
University of Agricultural Economics,
GKVK, Bangalore-560 065.
E-mail : prakashtnk@yahoo.com

**Num Vali Velanmai (Tamil)**
**P. Vivekanandan,**
45, TPM Nagar,
Virattipathu - 625 010. Tamilnadu
E-mail : numvali@vsnl.com

**Loksarvani (Gujarati) and**
**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P.O. Box No. 1550.
Ambawadi, Ahmedabad - 380 015.
E-mail : loksarvani@sristi.org
sujhbujh@sristi.org

**Ini Karshakan Samsarikkatte (Malayalam)**
**James T J,**
Peemade Development Society,
Peermade, Idukki-685 531, Kerala.
E-mail : pedes@md2.vsnl.net.in

Printed & Published by : Dr. K.L. Rao, on behalf of "Honey BeeAP" 102, Vayupuri, Secunderabad - 500 094. A.P.
Ph.: 040-27118555, Cell : 0 98660 01678. Printed at : Narendra Grafix, Chikkadpally, Hyderabad. Ph. : 30627739.

# సంపాదకీయం

పల్లెప్రజల సృజనాశక్తిని వెలికితీసి, సమాజ స్వావలంబనకు, సంక్షేమానికి, స్వయం సమృద్ధికి సాధనంగా ప్రతిబింబించాలన్న మా ప్రయత్నంలో భాగంగా గత మే నెలలో 'హనీబీ' తొలి సంచికను ఆవిష్కరించి మీముందుంచాం. పెద్దలు, పాఠకులు, శ్రేయోభిలాషుల సలహాలను స్వీకరిస్తూ ఈ సంచికనుండి 'హనీబీ'ని 'పల్లెసృజన'గా నామకరణం చేశాం. మా ఈ చిన్న సవరణ మీకు సమ్మతంగా ఉంటుందని ఆశిస్తున్నాము.

గత ఆరు నెలల్లో 'హనీబీ' నెట్‌వర్క్ ఆంధ్రప్రదేశ్‌లో పుంజుకుంది. 14 మంది ఇన్నోవేటర్లు ఎన్.ఐ.ఎఫ్.లో రిజిష్టర్ చేయబడ్డారు. వాలంటీర్ల సంఖ్య క్రమంగా పెరుగుతూ వుంది. ప్రభుత్వ సంస్థలు, యన్.జి.ఓ.లు, విశ్వ విద్యాలయాలు, కాలేజీలు, అనేక ఇతర సంస్థలు 'హనీబీఏపీ'కి తోడునీడగా నిలిచాయి. ఎన్.ఎ.ఎ.ఆర్.ఎం. చేసిన సహాయానికి మేము ఎంతో కృతజ్ఞులం. వీటన్నిటి సమ్మిళిత ఫలితమే విజయవంతమైన 15 అక్టోబర్ సమావేశం. ఆనాడు పన్నెండుమంది మన గ్రామీణ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ అనిల్ గుప్తా గారితో నాలుగు గంటలు చర్చలు జరిపారు. తదుపరి వారిలో నలుగురు శ్రీయుతులు చిరంజీవి, బంగార్రాజు, బ్రహ్మం, హిమాంశురాయ్, అహమ్మదాబాద్‌లో జరిగిన ఇన్నోవేటర్స్ సదస్సులో పాల్గొన్నారు. వారికి లభించిన ఆదరణ, గౌరవం, సత్కారం మన తెలుగు జాతికి గర్వకారణం.

ఈ రెండవ సంచిక రెండు నెలలు ఆలస్యంగా వచ్చింది. ఇకమీదట సరైన సమయానికి 'పల్లెసృజన' మీముందుకు తీసుకు రావడానికి మా శాయశక్తులా కృషి చేస్తాం. శ్రీమతి స్వాతిరెడ్డి సహాయ సంపాదకురాలుగా చేరడం మాకు ఎంతో ఆనందంగా ఉంది.

ప్రథమ సంచిక ప్రతి మండలానికి, కొన్ని గ్రామాలకు చేరాలని ప్రయత్నం చేశాం. ఈ సంచిక కూడా సాధ్యమైనంత వరకు గ్రామాలకు చేరడానికి పూర్తి కృషి చేస్తాం.

మా ఈ చిన్న ప్రయత్నాన్ని గౌరవించి, మమ్మల్ని ప్రోత్సహిస్తున్న మా చందాదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలి.

మీ సహాయ సహకారాలు మమ్మల్ని సరియైన పంథాలో నడిపిస్తాయి. ఈ సంచికపై మీ ఉద్దేశ్యాలను, విమర్శలను, సలహాలను తప్పక పంపించగలరని కోరుతున్నాను.

5వ ద్వైవార్షిక పోటీలకు మన తెలుగునాడు నుండి ఒక వెయ్యి ఎంట్రీలు రిజిష్టరు కావాలన్న మా ఆశ నెరవేరాలంటే మీ అందరి సహకారం శుభాకాంక్షలు సదా ఉండాలని కోరుతూ...

భవదీయ

**కె.ఎల్. రావు**

## గ్రామీణ సృజనాత్మక శక్తి వేదిక 'పల్లెసృజన'


పల్లెసృజన ఒక వేదికగా ఉపయోగపడాలంటే మీరు మీ సమస్యలను, ఆలోచనలను, జ్ఞాన సంపదను సంకోచించకుండా పంపండి. ఎంత చిన్న ఆలోచన అయినా సరే మేము ఆహ్వానిస్తాం. ప్రతి సంచికలో ఉత్తమ ఎంట్రీకి ఉచిత వార్షిక సభ్యత్వం ఇవ్వబడుతుంది. మీ సమస్యలను "పల్లెసృజన"లో ప్రచురిస్తాం. వాటి సమాధానాలు పాఠకులు పంపితే వాటిని కూడా ప్రచురిస్తాం. మీరంతా సహకరించి ఈ గ్రామీణ సృజనాశక్తి వెలుగుదారుల వేదికను సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ప్రార్థిస్తున్నాం. -సంపాదకవర్గం

పర్యావరణం
ప్రస్తుత దృశ్యం

### దోమల నిర్మూలనలో కారాకొల్లు గ్రామం

# యువకుల విశేష కృషి

విజ్ఞానశాస్త్ర రహస్యాల ఆవిష్కరణ అనేది మాయకాదు, మంత్రం కాదు. అబ్రకదబ్ర అంటూ అరచేతిలో అద్భుతాల్ని ప్రదర్శించే ఇంద్రజాలం అంతకన్నా కాదు. ప్రతి ఆవిష్కరణ వెనుక ఒక కృషి, కొన్నేళ్ళ నిరంతర పరిశ్రమ దాగివుంటుంది. ప్రకృతిలోనే మన సమస్యలకు పరిష్కారం దాగి ఉందన్న అత్యంత బలీయమైన విశ్వాసంతో చిత్తూరు జిల్లా తొట్టంబేడు



మండలంలోని ఓ కుగ్రామం 'కారాకొల్లు'కు చెందిన చంద్రశేఖర్ నాయుడు, చిరంజీవి నాయుడు వారి మిత్రులు అవిరళ కృషి చేస్తున్నారు.

చాలాకాలంగా వలం ప్రయోగాలను కొనసాగిస్తున్న వారికి దోమలు, పంటల్ని ఆశించి దిగుబడిపై ప్రభావం చూపే పురుగుల సమస్యకు ఒక పరిష్కారం కనుగొనాలన్న కోరిక పుట్టింది. ఆ నేపథ్యంలో కొన్ని ఆకుల మిశ్రమం పురుగుల్ని, దోమల్ని చంపగలిగే శక్తి కలిగి ఉంటుందేమో అన్న ఆలోచన కలిగింది. వారు ఆ దిశగా తమ పరిశోధనల్ని కొనసాగించారు. రకరకాల ఆకుల మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా మరింత దృష్టిని కేంద్రీకరించారు. తాము రూపొందిస్తున్న ఆకు రసాల మిశ్రమాల ద్వారా పరిష్కారం కనుగొనాలని లక్ష్యంగా ఎంచుకున్న సమస్యలు మూడు. 1) విచ్చల విడిగా ఎక్కడబడితే అక్కడ పెరుగుతూ పర్యావరణానికి హాని కలిగించే పార్థీనియం మొక్కలు, 2) పంట పొలాలను ఆశించి, దిగుబడిపై దుష్ప్రభావం చూపే పచ్చపురుగు, 3) మానవజాతిని అనేక రకాల రోగాలకు గురి చేస్తున్న దోమలు. తాము తయారు చేసిన అన్ని ఆకు రసాల మిశ్రమాలను ఈ మూడింటిమీద ప్రయోగిస్తూ వచ్చారు.

**అనుకోకుండా ఆవిష్కరణ :** ఆకు రసాలను కలిపి మిశ్రమంగా చేయడానికి రోజూ వాటిని ఒక పాత్రలో వేసి అందుబాటులో ఉన్న కట్టెపుల్ల వంటి వాటితో కలియబెట్టేవారు. ఆ క్రమంలో భాగంగా ఒకరోజు ఒక చెట్టునుంచి పచ్చిపుల్లను విరిచి కలియబెట్టి పక్కన ఉంచేశారు. మరునటిరోజు యాదృశ్చికంగా గమనించేసరికి ఆ పుల్ల ఆకు రసాల మిశ్రమంలో ముంచినంతమేర ఎండిపోయి వుంది. ఆశ్చర్యంతో మరో పచ్చిపుల్ల తీసుకుని దాన్ని కూడా ఆ మిశ్రమంలో వేశారు. కొన్ని గంటలకు అదికూడా ఎండిపోయింది. ఆ రసాన్ని ఓ పూలమొక్క పచ్చి ఆకుమీద వేశారు, అదికూడా మాడిపోయింది. దాన్ని పార్థీనియం మొక్కలపై ప్రయోగించవచ్చని వారికి అనిపించింది.

అదే ఆకు రసాల మిశ్రమాన్ని రకరకాల పురుగులపై ప్రయోగించి చూశారు. అన్నీ నిమిషాల వ్యవధిలోనే చచ్చిపోయాయి. మిడతలపై వాడారు, ఫలితం కనిపించింది. అంతిమంగా ఇదే మిశ్రమాన్ని దోమలపై ఎందుకు వాడకూడదన్న ఆలోచన వచ్చింది. అయితే అది పురుగులపై ప్రయోగించి

కొన్ని ఆకుల మిశ్రమం పురుగుల్ని, దోమల్ని చంపగలిగే శక్తి కలిగి ఉంటుందేమో అన్న ఆలోచన కలిగింది. వారు ఆ దిశగా తమ పరిశోధనల్ని కొనసాగించారు. రకరకాల ఆకుల మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా మరింత దృష్టిని కేంద్రీకరించారు. తాము రూపొందిస్తున్న ఆకు రసాల మిశ్రమాల ద్వారా పరిష్కారం కనుగొనాలని లక్ష్యంగా ఎంచుకున్న సమస్యలు మూడు. 1) విచ్చల విడిగా ఎక్కడబడితే అక్కడ పెరుగుతూ పర్యావరణానికి హాని కలిగించే పార్థీనియం మొక్కలు, 2) పంట పొలాలను ఆశించి, దిగుబడిపై దుష్ప్రభావం చూపే పచ్చపురుగు, 3) మానవజాతిని అనేక రకాల రోగాలకు గురి చేస్తున్న దోమలు. తాము తయారు చేసిన అన్ని ఆకు రసాల మిశ్రమాలను ఈ మూడింటిమీద ప్రయోగిస్తూ వచ్చారు.

చూడడం సాధ్యంకాదు. అందువల్ల ఆల్ అవుట్‌లో ఈ ద్రవాన్ని పోసి వాడి చూద్దాం అని భావించారు. అలా చేసే సరికి అనూహ్యమైన ఫలితం కనిపించింది. గాఢమైన ద్రావణం అందులో వినియోగించే సరికి కొద్దిసేపటికే దోమలు చచ్చిపోయాయి. ద్రావణం గాఢత తగ్గించి మరోసారి ప్రయోగించారు. పారిపోయాయి. ఆశించిన ఫలితం లభించింది.

ఒకసారి దోమలపై ప్రభావం చూపిన తర్వాత అదే దిశగా మరికొన్ని ప్రయత్నాలు కొనసాగించారు. తక్కువ గాఢత గల మిశ్రమాన్ని పైపూతగా కాళ్లు, చేతులకు పూసుకుని పడుకుంటే దోమలు కనీసం ఆ పూత వున్న ప్రాంతాన్ని సమీపించడం లేదని వారి దృష్టికి వచ్చింది. ఒక కాలికి పై పూతగా ఈ ద్రావణాన్ని పూసుకుని మరో కాలిని మామూలుగా ఉంచి పడుకుంటే తెల్లవారే సరికి పూతలేని కాలిపై దోమకాట్లకు దద్దుర్లు లేచాయి. 'పైపూత'గా వాడితే ఇది దోమలు దూరం చేస్తుందని తెలిసి వచ్చింది.

సర్వరోగ నివారణిగా ఈ ఆకురసాల మిశ్రమ ద్రావణాన్ని ప్రయోగించి చూడడం జరుగుతోంది. పూర్తిగా ప్రకృతిలోంచి తయారైన ఈ ఆకురసాల మిశ్రమం పురుగుల్ని చంపుతోందంటే బ్యాక్టీరియాను కూడా చంపుతుందనే ఆలోచనతో ఆ దిశగా ప్రయోగించారు. బ్యాక్టీరియాను నశింపజేస్తే చాలు గాయాల్ని సైతం త్వరితగతిని మాన్పించవచ్చునని వారికి అనిపించింది. వారిలో ఒకరి ఎద్దుకు గాయమైతే ఆ మిశ్రమాన్ని ప్రయోగించారు. గుణం కనిపించింది. కొందరు వ్యక్తుల గాయాలపై కూడా ప్రయోగించారు. ఫలితం ఆశాజనకంగా ఉంది. దీర్ఘకాల చర్మవ్యాధులపై కూడా అమోఘంగా పని చేస్తోందని తెలిసింది. జలుబు చేస్తే ముక్కు రంధ్రంలో రెండుమూడు చుక్కలు ఈమిశ్రమాన్ని పోసి చూశారు. మర్నాటికి ఈ జలుబు లక్షణాలే కన్పించకుండా పోయాయి. దీన్ని పూర్తి కాన్‌సెంట్రేటెడ్‌గా పార్థీనియం మొక్కల నిర్మూలనకు వాడుతోంటే కొద్దిగా డైల్యూట్ చేసి మొక్కకు హానికరం కాకుండా పురుగులపై ప్రయోగిస్తున్నారు. దోమలపై వాడకానికి ఇంకా డైల్యూట్ చేస్తున్నారు. అదే విధంగా గాయాలు, చర్మవ్యాధులపై వాడుతున్నప్పుడు వివిధ గాఢతల్లో ఉపయోగించడం జరుగుతోంది. ఈ ఆకురసం




నిజానికి దీన్ని ప్రోయగించి చూసేప్పుడు వీరు అనేక ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. కొన్ని ఆకు రసాలు చర్మంపై పూతగా ఉపయోగిస్తే దద్దుర్లు లేచేవి. అలాంటప్పుడు నిరుత్సాహపడకుండా పాజిటివ్ దృక్పథంతో ఇతర రకాల మిశ్రమాలతో తమ ప్రయోగాల్ని చేస్తూ వచ్చారు. ఇందులో బహుముఖ ప్రయోజనాలు ఉంటాయనే విశ్వాసంతో ప్రయోగాల్ని కొనసాగిస్తున్నారు.

ఒక్కో ఆకురసాల మిశ్రమాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి వివిధ గాఢతల్లో వివిధ అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇన్‌సెక్టిసైడ్, ఫంగిసైడ్, హెర్బిసైడ్‌గా పని చేస్తుందని చిరంజీవి నాయుడు చెప్పారు. ఈ ప్రయోగాలు ఇంకా లోతుగా కొనసాగాలన్నది వారి ఆకాంక్ష.

గతంలో వ్యవసాయిక ప్రయోజనాలపై కూడా వారి కృషి సాగింది. లోవోల్టేజి వచ్చినప్పుడు పొలాల్లో బోరుకు ఉండే విద్యుత్తు మోటారును 'ఆటోమేటిగ్గా' ఆపేసే ఒక చిన్న పరికరాన్ని వారు రూపొందించారు. దీనివల్ల మోటారు వేసినంతసేపు దాన్ని ఆఫ్ – ఆన్ చేయడానికి ఒక మనిషి కాపలా కాసే

శ్రమ తప్పింది. కాలక్రమంలో ఇనుమడించిన ఉత్సాహంతో సాగిన వారి పరిశోధనలు దోమలను నిర్మూలించడం వైపు మళ్ళాయి. దోమ లార్వాలపై ప్రభావ వంతంగా పని చేసి, వాటిని చంపే శక్తి కుక్కపాయల ఆకు అనే ఆకుపసరు ఉందని వారు కనుగొన్నారు. అయితే లార్వాలపై ఒక ఆకు పసరు ప్రయోగించడం, తద్వారా దోమల బెడదను నివారించాలనుకోవడం జనసామాన్యంలో సాధారణ వినియోగానికి ఏమాత్రం ఆచరణ సాధ్యం? అనేది ప్రశ్నగానే మిగిలిపోయింది. అందుకే వారి పరిశోధనలు దిశ మరలి నేరుగా దోమలమీదే ప్రభావం చూపాలనే లక్ష్యంతో కొనసాగాయి.



NAARM లో తమ ప్రయోగాలను ప్రదర్శిస్తున్న చంద్రశేఖర్ నాయుడు గారు

అందులో భాగంగానే కొన్ని ఆకు రసాల మిశ్రమంతో దోమలను నిర్మూలించడాన్ని కనుగొన్నారు. తాము కనుగొన్న విషయాన్ని యూనివర్సిటీలు గుర్తించి, శాస్త్రబద్ధంగా ఇదే విషయంలో పరిశోధనల్ని కొనసాగించాలన్నది వారి కోరిక. అలా జరిగితే మానవాళిని వేధిస్తున్న వాటిలో ఒకటైన దోమల సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొన్నట్లు అవుతుందని వారి విశ్వాసం. ఇందుకు మన యూనివర్సిటీలు ముందుకు వసచ్తే బాగుంటుంది.

చుట్టూ వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే లేచి చిన్న ప్రయత్నమైనా చేసి దివ్వెను విలిగించాలన్న ఆశయంతో చంద్రశేఖర నాయుడు మిత్రబృదం వినూత్నమైన ప్రక్రియలతో ప్రకృతిని శోధిస్తూ పల్లెప్రజల సమస్యలకు పరిష్కారాలు సాధిస్తున్నారు. వీరికి 'పల్లెసృజన' ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

•

## ఓ చిరు ఆలోచన .....!

రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు మనకు చాలా ఊర్లపేర్లు సరిగ్గా కనపడక చాలామంది మనం ఊర్లో ఉన్నామని తోటి ప్రయాణికులను అడుగుతుంటాం. అందుకే రైలు వేగంగా వెళ్తున్నా చదవటానికి వీలుగా క్రింద చూపిన విధంగా ప్రతి స్టేషన్లో అక్షరాలను రాస్తే బాగుంటుంది.

రైల్వే ప్లాట్‌ఫారంపైన, రైలు కిటికీలోనుండి చూసే వ్యక్తికి అభిముఖంగా అక్షరాలు ఉండాలి.

ఈ విధంగా కనీసం మూడు చోట్ల స్టేషన్ పేరు కనబడాలి.

ప్లాట్‌ఫారం పైనున్న వారు కూడా ఇబ్బంది లేకుండా పేరు చదవగలగాలి. – కిషన్ పవార్

# ఆలేరు


# 'బ్రహ్మ'ం సృష్టి - గ్యాస్ సహాయంతో ఇస్త్రీ పెట్టె

మానవుని అభివృద్ధిలో వస్త్రధారణ అతి ముఖ్యంగా మారింది. వస్త్రాలంకరణలలో చాలా మార్పులు వచ్చాయి. వస్త్రాలను శుభ్రంగా ఉంచుకొని వాటిని సరియైన మెరుగులతో ఇస్త్రీ చేసుకుంటున్నారు. పురాతన కాలంలో వేడినీటి పాత్ర హాయంతో ఇస్త్రీ చేసుకునేవారు. కాలక్రమేణా వేడినీటి పాత్ర స్థానాన్ని బొగ్గుల పెట్టె, ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు ఆక్రమించాయి. మరీ ఇప్పుడు గ్యాస్ ద్వారా మన బ్రహ్మం ఇస్త్రీ పెట్టె తయారు చేశాడు.

బొగ్గుల ఇస్త్రీ పెట్టె :

మనం కాల అభివృద్ధి పథంలో ఒక భాగంగా విద్యుత్ ఇస్త్రీ పెట్టె వచ్చింది. వీటిని గృహస్తులు ఉపయోగిస్తున్నారు. ఉద్యోగస్తులకు వీలుగా ఉంటుంది. ఇందులో నష్టాలు లేకపోలేదు. విద్యుత్ షాక్‌కు గురి కావడం, విద్యుత్ కోత, విద్యుత్ సమస్య ఇలా చెప్పుకుంటూ పోతే చాలా నష్టాలే కనబడుతాయి.

ఇలా బొగ్గుతో, విద్యుత్‌తో నష్టాలు




ప్రమాదాలు ఉన్నాయి. మానవునికి, దేశ వనరులకు కొరత కూడా ఉంది.

ఇలాంటి సమస్యలకు బ్రహ్మం పరిష్కారం చెబుతాడు. అది ఎలాగో చూడండి.

విద్యుత్ వల్ల, బొగ్గు వల్ల ప్రమాదాలు ఉన్నాయి. ప్రస్తుత కాలంలో మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పర్యావరణ విషయంలో నష్టం ఉంది.

ఇలాంటివి ఏవీ లేకుండా గ్యాస్ ద్వారా ఇస్త్రీ పెటెచటను మన బ్రహ్మం తయారు చేశాడు. అది ఎలాంటి పర్యావరణ ఇబ్బందులు లేకుండా, అతి తక్కువ ఖర్చుతో ఎలాంటి పరిస్థితిలో అయినే కేవలం 10 గ్రాముల గ్యాస్‌తో గంటసేపు ఇస్త్రీ చేసుకోవచ్చు. ఆలోచిస్తే మానవునికి గాని, పర్యావరణానికి గాని, దేశానికి గాని ఎటువంటి నష్టం వాటిల్లదు. భద్రతతో కూడుకున్న ఈ గ్యాస్ ఇస్త్రీ పెట్టె తేలికైనది. ●



సృజనాత్మక విషయాలను
కనిపెట్టడంలో తెలుగు వెలుగులను
వెలికి తీయడంలో 'పల్లెసృజన'కు
సహకరించండి.
మన తెలుగు కీర్తిని దిగ దిగంతాలకు
వ్యాపించేందుకు మీవంతు సహకారం
అందించండి.
మీకు తెలిసిన వారెవరైనా మీ
గ్రామంలో వారి వారి సృజనాత్మక
శక్తితో ఏవైనా పరికరాలు, వైద్యం
మరేదైనా కొత్త విషయాలను
కనిపెట్టివుంటే వాటిని వెంటనే మాకు
తెలియజేయండి. వాటికి జాతీయ
స్థాయిలో గుర్తింపు తేవడానికి
మీవంతు సహకారం అందించండి.

– ఎడిటర్.


# గ్రామీణ సృజనాత్మకతకు వేదికగా తెలుగునాట ప్రవేశించిన 'హనీబీఏపి'

జాతీయ సృజనా కేంద్రం (నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ – యన్.ఐ.ఎఫ్.) వారి 'పల్లెసృజన' పత్రిక మొదటి సంచిక 2006 మే 18న విడుదల చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పి.యం. భార్గవ గారు (ఉపాధ్యక్షులు, నేషనల్ నాలెడ్జి కమీషన్) విచ్చేసి, యన్.ఐ.ఎఫ్. ఐదవ ద్వైవార్షిక పోటీలను ఆంధ్రప్రదేశ్‌లో ఆరంభించారు. సభా ప్రారంభానికి ముందుగా ఇన్నోవేటర్స్ తమతమ పరికరాలను అతిథులకు చూపించి వారు అడిగిన వివరాలు తెలియజేశారు. ముందుగా విచ్చేసిన అతిథులు ఇన్నోవేటర్స్ ప్రదర్శించిన పరికరాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమం డా. భార్గవ, ప్రొ. అనిల్ గుప్తా, డా. గీర్వాణి, శ్రీ వివేకానంద్, డా. కె.ఎల్. రావు, బ్రిగేడియర్ గణేశం గార్లచే జ్యోతిప్రజ్వలన తర్వాత సభ ప్రారంభమైంది.

డా. కె.ఎల్. రావు స్వాగతోపన్యాసం చేయగా, డా. గీర్వాణి గారు యన్.ఐ.ఎఫ్.తో తన అనుబంధాన్ని వివరిస్తూ మన సంస్కృతికి, సాంప్రదాయానికి సంబంధించిన జ్ఞాన పరిరక్షణ ఆవశ్యకతను గురించి చెప్పారు. భారతదేశంలోని నిరక్షరాస్యత పల్లెల్లో దాగున్న విజ్ఞానానికి ఏమాత్రం అడ్డు రాలేదని దేశం తనదైన శైలిలో ఈ విజ్ఞానాన్ని ముందు తరాలకు అందజేస్తూ వచ్చిందని, ఇతర ప్రపంచ దేశాలతో పోల్చితే ఈ విషయంలో మనదేశం ఎంతో మెరుగైన స్థాయిలో వుందని తెలియజేశారు. ప్రొ. అనిల్ గుప్తా గారు పల్లెల్లోని ఇన్నోవేటర్స్‌తో తన అనుభవాలను తెలియజేస్తూ గ్రామాల్లో దాగివున్న విలువైన జ్ఞాన సంపదను గుర్తించి, వెలిదీయడానికి యన్.జి.ఓ.లు, స్వచ్ఛంద కార్యకర్తలు, పరిశోధన శాలలు ముందుకు రావాలని కోరారు. దేశమంతటా ఈ జ్ఞానానికి మార్కెట్‌ను కూడా సృష్టించాలని విజ్ఞప్తి చేశారు.

డా. భార్గవ గారు 5వ ద్వైవార్షిక పోటీలను లాంఛనంగా ప్రారంభిస్తూ పల్లెసృజన కు ప్రస్తుత రీసెర్చికి గల తేడాను విపులంగా తెలిపారు. యన్.ఐ.ఎఫ్. మరియు నాలెడ్జి కమీషన్ కలిసి పనిచేయడానికి ఉన్న ఆస్కారాన్ని గురించి వివరించారు.




బ్రిగేడియర్ గణేశం గారు 'హనీబీఏపి' స్వచ్ఛంద సంస్థను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించడానికి ప్రేరణ శ్రీ అనిల్‌గుప్తా గారే అని తెలిపారు. దేశంలో ఎన్.ఐ.ఎఫ్. చేస్తున్న మహత్కార్యాన్ని తెలుగుజాతికి అందించాలన్న సదుద్దేశ్యంతో, ఆరాటంలో తాను కె.యల్. రావు మరియు శ్రీ చంద్రకాంత్ శర్మ గారు కలిసి నాంది పలికామని తెలిపారు.

ఏ సంస్థకైనా భావ ప్రకటనకు ఒక వేదిక అవసరం. కానీ, 'హనీబీఏపి'కి తెలుగులో త్రైమాసిక పత్రిక 'పల్లెసృజన' తలపెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమకు తోడ్పడిన సింగరేణి కాలరీస్ సి.ఎమ్.డి. ఖాజా గారికి, ఇతర మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.


ఆహుతుల సన్నిధిలో కరతాళ ధ్వనులతో తెలుగుదేశ ఇన్నోవేటర్లు ఆదివాసి విక్రమ్ రాథోడ్ ద్వారా హనీబీ తొలి సంచికను ఆవిష్కరించబడినది. శ్రీ లింగబ్రహ్మం, శ్రీ కృష్ణ, శ్రీ వెంకటరెడ్డితో విక్రమ్ రాథోడ్ గార్లను ముఖ్య అతిథి శాలువతో సత్కరించారు. ఎన్.ఐ.ఎఫ&. నుండి వారి ఇన్నోవేషన్‌కు గుర్తింపుగా సర్టిఫికెట్లు ఇవ్వబడ్డాయి.

ఆహుతులు వేదికపైకి వచ్చి ఎంతో ఉత్సాహంగా హనీబీఏపి ప్రయత్నాన్ని హర్షిస్తూ ఈ సంస్థకు పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనే విశ్వాసాన్ని తెలియజేశారు. ●

**ఆవిష్కరణ**

# పరిశోధన / శోధన

## INVENT / INNOVATE)



- పైడిమర్రి చంద్రకాంత శర్మ,
చీఫ్ జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్

పందొమ్మిదవ శతాబ్దం నుండి సాంకేతిక పరిశోధనలకు ప్రాముఖ్యత లభించింది. అంతకుముందున్న శోధనలకు తగిన ప్రాచుర్యం లభించలేదు. పాత రాతియుగం నుంచి మానవులు శోధన చేస్తూనే వున్నారు. ఆ కృషి ఫలితమే త్రవ్వకాలలో బయటపడిన పనిముట్లు, లోహాలు, కట్టడాలు మొదలగునవి. నాటి ఔషధాలు, వస్త్రాలు, ఆభరణాలు కూడా అటువంటి శోధనలోంచే వచ్చాయి. ఈ శోధన ఆగదు. నడుస్తూనే వుంటుంది. అయితే పారిశ్రామిక విప్లవం, సాంకేంక పరిశోధనలకు ప్రచారం ఎక్కువై శోధనలెన్నో మరుగున పడ్డాయి. పరిశోధనల్లో పట్టభద్రులకు, విద్యాధికులకు మాత్రమే అవకాశాలు వచ్చాయి. కాని, శోధనలో నిరక్షరాస్యులు, అక్షరాస్యులు, మామూలు రైతులు, గృహిణులు, కంసాలీలు, గ్రామ వైద్యులు, ఇతర వృత్తులవారు కూడా ఎంతో కృషి చేసి ప్రగతి సాధించారు.

పరిశోధన (ఇన్నోవేషన్) అంటే సమాజానికి ఉపయోగించే సాంకేతిక సృష్టి. ఉదా. : మోటార్, విద్యుత్ బల్బు, టెలిఫోన్, కంప్యూటర్.

శోధన అంటే దొరికే వనరులు, కొత్త పరిస్థితిలో ఉపయోగకరం చేయటం లేదా ఉపాయంతో శ్రమ తగ్గించుటకు లేదా వృధా (వేస్ట్)ను తగ్గించుట.

పరిశోధన - శోధన కొన్ని ఉపాహరణలు.

| పరిశోధన | శోధన |
|---|---|
| మోటారు కారు | లారి |
| గ్రామఫోను | నేపథ్యగానం |
| బల్బు | ట్యూబ్‌లైట్ |
| ఫంకా (ఫ్యాన్) | ఏర్ కూలర్ |
| బ్యాటరీ లైటు | సైకిల్ ల్యాంప్ |
| చలనచిత్రం | ద్విపాత్రాభినయం |


పరిశోధనలు శాస్త్రవేత్తల ప్రయోగాల నుండి జరిగితే, శోధన సామాన్య మానవుడి జీవితం నుండి, పొలంలోనో, దుకాణంలోనో జరుగుతుంది. నాగరికత ప్రారంభం నుంచే శోధన జరుగుతూ వుంది. కాని, విజ్ఞాన శాస్త్రం (సైన్స్) అభివృద్ధి చెందిన తరువాతే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. పరిశోధన విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రం (ఇంజనీరింగ్ టెక్నాలజీ)ని గూర్చి ఎన్నో పుస్తకాలున్నాయి. కాని, సామాన్య జనులు శోధనను గూర్చి ప్రచురణలు అరుదు. అట్టి వారిని ప్రోత్సహించడానికి ఎన్.ఐ.ఎఫ్. జాతీయ శోధన సంస్థ అహ్మదాబాదు కృషి చేస్తుంది. ఆ కృషి ఫలితంగా వేలమంది భారతీయులకు గుర్తింపు, ప్రోత్సాహం లభించడమే గాక స్వయంకృషితో ఉపాధి కల్పనకోసం ప్రోత్సాహాలు కూడా ఇవ్వబడ్డాయి. మన తెలుగువారిలో ఈ గౌరవం నలుగురికి లభించింది.

ఈ శోధనకు జాతీయ స్థాయిలో ఆచార్య అనిల్ గుప్తా (అహమ్మదాబాద్) గారు మార్గదర్శి. జాతీయ విజ్ఞాన శాస్త్ర పారిశ్రామిక సంస్థ (సి.యస్.ఐ.ఆర్.) అధిపతి శ్రీ ఆర్.ఎ. మశేల్కర్ గారు కూడా ఈ కృషిలో పాల్గొంటున్నారు. మన రాష్ట్ర స్థాయిలో బ్రిగేడియర్ పి. గణేశం గారు, డా. కె. లోకేందర్ రావుగారు సమన్వయకర్తలుగా ఉన్నారు. వీరి కృషిని ఎన్నో దినపత్రికలు ప్రచారం చేశాయి. గత జూన్ 18న ఆచార్య అనిల్ గుప్తా గారు శోధనలో ఫలితాలు సాధించిన నలుగురు తెలుగువారిని హైదరాబాద్ యన్.ఐ.ఆర్.డి.లో సన్మానించారు. వీరిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శ్రీ రమేష్ రాథోడ్ గారికి రాష్ట్రపతి బహుమతి కూడా లభించింది. ఈ విధంగా మారుమూల గ్రామాల్లో జరిగే శోధనను గుర్తించి, ప్రోత్సాహకాలు ఇవ్వడమే కాకుండా ఆ శోధనలకు స్పందించి అవకాశం పెంపొందించి శోధన లాభాలు సమాజానికి అందజేయడానికి కృషి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఒకప్పుడు అగ్గిపెట్టెలో ఒదిగే చీరలను నేసిన మన భూమిలో ఇంకా ఎన్నో శోధనలు రావాలని మా ఆకాంక్ష.

# సృజనాత్మకతతో కొబ్బరికాయ నారను తీసే యంత్రం కనుగొన్న జయశీలన్

సృజనాత్మకతకు అనుకూల పరిస్థితులు ఏర్పడితే అద్భుతాలు సాధించవచ్చని ఆర్. జయశీలన్ అనే అతను రుజువు చేశాడు. అతని సృజనాత్మకత కొబ్బరికాయ నారను తీసే యంత్రాన్ని కనుగొనటానికి దోహద పడింది. అతను ప్రతిరోజూ తన పొలంలో కొబ్బరి నారను తీసే పనివాళ్ళను చూసేవాడు. అప్పటినుంచి అతను నిరంతరం నారతీసే విధానాన్ని ఇంకా సులువుగా తీసే విధానమేదైనా ఉందేమో నని ఆలోచించేవాడు. ఎప్పుడైతే చాలా సులువుగా ఈ విధానం ద్వారా తీయవచ్చనే ఆలోచన వచ్చిందో అప్పటినుంచి భార్యా ఇతర పరిశీలురతో కలిసి తన ఆలోచనకు రూపం ఇచ్చాడు. తర్వాత కాలంలో ఈ యంత్రాన్ని మరికొద్ది మార్పులతో మరొక ఎనిమిది భాగాలతో కూడిన నూతనమైన యంత్రాన్ని అభివృద్ధి చేసాడు. కొబ్బరి వ్యాపారం చేస్తున్న వారందరికీ నారతీసే పని ఎంత కష్టతరమైనదో తెలిసినా 44 ఏళ్ళ జయశీలన్ 7 రకాల మామిడి, కొబ్బరి మాగాని యజమానిగా ఉన్న ఇతను కూడా ఈ పని కష్టతరమైనదని గుర్తించారు.

నిజానికి తండ్రి ఆర్మీలో పని చేసినా, కుమారుడు పదవ తరగతి పాస్ అయిన తర్వాత భూమిని సాగు చేసుకుంటూ, కొబ్బరి వ్యాపారాన్ని అభివృద్ధి చేయటానికి సానుకూలంగా ఉన్నప్పుడు సంతోషంగా స్పందించాడు. అప్పటినుంచి అతను కుటుంబాన్ని, కొబ్బరి వ్యాపారాన్ని సమంగా చూసుకుంటూ వాటికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చాడు. తోబుట్టువులు డాక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు. చెల్లెలు గృహిణి గా వారి వారి బాధ్యతలు నెరవేరుస్తున్నా, ఇతను తన రంగంలో ఆసక్తి కనబరిచేవాడు. ఇతను తన పొలంలోనే కాక ఇతరుల పొలంలో కూడా వారి సహాయకారిగా ఉండేవాడు. సహజంగా తన ఊర్లోని కొబ్బరి కాయల్ని దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించేవారు. మొదట్లో ఇతను కూడా అందరిలాగే రోజువారి కూలీలను ఈ నార తీయటానికి నియమించుకునేవాడు. శ్రమ, సమయం వృధా చేయని పద్ధతి గురించి ఆలోచిం చటం మొదలు పెట్టాడు. ఆ తపనే తన



ఆలోచనకు ఓ రూపం ఇచ్చింది. తన ఖాళీ సమయాన్నంతా ఈ యంత్రాన్ని రూపకల్పన చేయటానికి వినియోగించాడు. ఇతను 85 కి.మీ. ప్రయాణం చేసి అంగడిలో కొబ్బరికాయలను అమ్మడానికి వెళ్ళేవాడు. తనకొచ్చిన ఆలోచనలను అక్కడి వ్యాపారులతో కలిసి ఎప్పటికప్పుడు చర్చించేవాడు. లక్ష రూపాయల ఖర్చుకు వెనకాడలేదు.

గ్రామస్థులు అతని ఆలోచనలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోయినప్పటికి ఉపాధ్యాయురాలైన భార్య మాత్రం అతన్ని సమర్థిస్తూనే ఉండేది. ఇతను కబడ్డీ ఆటలో జిల్లా కెప్టెన్‌గా ఉండేవాడు. ఆ ఆటలో ఎంత ఆసక్తి కనబర్చేవాడో అంతే ఆసక్తిని ఈ యంత్రాన్ని తయారు చేయటంలో కూడా కనబరిచేవాడు.

ఇతను 1991లో కొబ్బరి వ్యాపారాన్ని చేస్తున్నా, ఎనిమిది సంవత్సరా లు ఏకధాటిగా ఈ యంత్ర రూపకల్పనలో నిరంతర కృషి చేసి, 1999లో విజయం సాధించాడు.

**సృజనాత్మకతను పెంపొందించుట :**

మొదట ఈ యంత్రాన్ని మూడు బ్లేడ్‌లతో కూడినదిగా రూపొందించాడు. ఈ బ్లేడ్‌లలో ఒకటి కొబ్బరి కాయలోకి గుచ్చటం, మరి రెండు కాయలోని గుజ్జును వెలికి తీయటానికి ఉపయోగపడేవి. కాని ఇంకా సులువుకోసం రెండు బ్లేడ్‌ల యంత్రాన్ని రూపొందించాడు. ఈ యంత్రానికి సామర్థ్యంతో పాటు ప్రామాణికత కూడా పెరిగింది. ఈ యంత్రానికి 1.5 హెచ్.పి. సామర్థ్యంతో కూడిన మోటారును అమర్చి దానికి సహాయకారిగా ఒక చక్రాన్ని ఒక పెద్ద బెల్ట్ సహాయంతో అమర్చాడు. ఆ చక్రానికి 3/4 ఇంచులతో కూడిన బ్లేడ్‌లు, ఒక ఇంచ్ దూరంలో అమర్చినట్లయితే కొబ్బరికాయ పీచును సులువుగా విడదీయవచ్చు. ఈ మోటారుకు మొదట స్విచ్ ఉండేది కాని క్రమేణా కాలి ద్వారా ఈ మోటారును నడిపే విధంగా తయారు చేసాడు. ఇటువంటి ఆరు మోటార్లతో కూడిన ఆరు యంత్రా

లను సమగ్రంగా ఒకే యూనిట్‌లాగా తయారు చేసాడు. తద్వారా కొబ్బరి కాయల్లోని నార కొంత మిగిలి ఉండేది. అది రవాణాలో కాయలకు కొంత రక్షణగా ఉంటుందని భావించి వదిలేసేవారు. ఈ యూనిట్ల ద్వారా కొబ్బరి పీచు 4, 5 సార్లు తొలగించబడేది. ఇలా 1 గంటలో 150 కాయలు సగటున నార తొలగించబడేవి. 8 గంటల్లో ఆరు యూనిట్ల ద్వారా 7,200 కాయల నార తీయబడేది. ఈ పనికి ఆరుగురు కూలీలు నియమించబడేవారు. దీని ఖర్చు 7,200 కాయలకు 336 రూపాయలు అయ్యేది. (ఒకొక్కక్కరికి రూ. 50 చొప్పున 6 మందికి పంచబడేది) కరెంటు రూ. 3లకు ఒక యూనిట్ చొప్పున 12 యూనిట్లకు ఖర్చు కూడా ఇందులో భాగమే.


**గుర్తింపు – అవార్డులు :**

ఇతనికి 2001లో 'నేషనల్ ఇన్నోవేష్ ఫౌండేషన్' వారి 'నేషనల్ గ్రాస్‌రూట్స్ టెక్నాలజికల్ ఇన్నోవేషన్స్ & ట్రెడిషనల్ నాలెడ్జ్ అవార్డ్' లభించింది. 'హనీబీ' నెట్‌వర్క్ వారి ప్రోత్సాహమే ఈ అవార్డుకు మూలం.

ఇవేగాక తమిళనాడు రాష్ట్ర బహుమతి రూ. 25,000/–లు కూడా గెలుచుకున్నాడు. ఇతని యంత్రం ద్వారా ఇతనికి మీడియాలో మంచి గుర్తింపు వచ్చింది. ఈ అవార్డుల ద్వారా, మీడియా ద్వారా ఇతనికి తన గ్రామంలో ఒక గుర్తింపు, ప్రత్యేకమైన స్థానం లభించాయి. ఈ యంత్రం కనీసపు ధర రూ. 13,500/–లుగా అమ్మటానికి నిర్ణయించారు. ఇతర కొబ్బరి వ్యాపారస్తులను ఒప్పించి, ఈ రకంగా 30 యంత్రాలు అమ్ముడుపోయాయి. తన సృజనాత్మకతకు సేవా సంస్థ ద్వారా పేటెంట్ హక్కులు లభించాయి. యన్.ఐ. యఫ్. వారు సుందర మోహన్ అనే ఒక ఐ.ఐ.టి. ఇంజనీరింగ్ విద్యార్థిని ఈ యంత్ర నమూనాను తీర్చి దిద్దటానికి నియమించారు. భవిష్యత్తులో పరిశోధనలో కార్యాచరణ రూపం దాల్చటం, ఆ విద్యార్థి 4 బ్లేడ్‌లతో కూడిన మరొక యంత్రాన్ని రూపొందించటం ఇది చూడటానికి బాగుండటమే కాక కొబ్బరి కాయ నారను ఒక్కసారికే తొలిచే విధంగా రూపొందించాడు. కాని, దీన్ని ఉపయోగించాలంటే కొబ్బరి కాయల పరిమాణం (సైజు) అంతా ఒకేలా ఉండాలి. అప్పుడే ఈ 4 బ్లేడ్‌ల సాధనం ఉపయోగపడుతుంది. ఈ లోపం జయశీలన్ ఒప్పుకోలేదు.

ఒకవైపు ఈ యంత్రాన్ని గురించి ఆలోచిస్తూనే మరోవైపు ఆరు హుక్స్ యూనిట్‌ను ఉపయోగించేవాడు. ప్రతి యూనిట్‌కి మోటార్‌ను హస్కింగ్ రాడ్‌తో కలుపుతూ బెల్ట్ ద్వారా చక్రం (గిలకలాంటి పరికరం) బిగించాడు. ఈ మోటార్‌ను తరచుగా వాడటం వల్ల ఆ బెల్ట్‌ను ప్రతినెల మార్చాల్సి వస్తుంది. దాని ధర రూ. 3 నుండి 4 వేల వరకు అవుతుంది. ఈ మోటార్ స్విచ్ & కాయిల్ తరచుగా అరిగిపోతూ వుండటం వల్ల ఖర్చు పెరిగిపోతుంటుంది. ఇటువంటి సమస్యలన్నీ సహచర వ్యాపారులతో కూడి సంభాషించేవాడు. (ఈ సేవాసంస్థ 60 మంది సభ్యులతో కూడి వుండేది) మరొక క్రియాశీలి మనోహరన్ అనే అతను ఎనిమిది యూనిట్‌లతో కలిపిన యంత్రాన్ని 1.5 హార్స్‌పవర్ లేక 2 హెచ్.పి. సామర్థ్యం గల మోటారును ఉపయోగించి ఒక కడ్డీ రెండు ఫ్లై వీల్స్‌తో కూడిన గేర్ మెకానిజం ద్వారా ఉపయోగించవచ్చని సలహా ఇచ్చాడు.

జయశీలన్‌కు అనుచరులుగా మనోహర్ మరియు బాలన్ అనే ఇద్దరు పనిచేసేవారు. ఒక సమగ్ర యూనిట్‌కు 2 హెచ్.పి. మోటార్‌ను, 2 ఫ్లై వీల్స్‌ను కలిపి తయారు చేసారు. నారతీసే ఆ బ్లేడ్‌ను మధ్యలో అమర్చి చుట్టూ తిరగటానికి వీలుగా దాన్ని అమర్చారు. ఈ రెండు ఫ్లైవీల్స్ ఆ వేగాన్ని నియంత్రిస్తూ ఉంటాయి. దీనికి ఒక గేర్, క్లచ్ కూడా కలపబడి ఉంటాయి. ఇంతటి అమరికతో కూడిన ఈ యంత్రం ద్వారా ఒక గంటలో 1000 కొబ్బరి కాయల వరకు నారను తీయవచ్చు. ఈ మోడల్ యంత్రానికి వేరే స్విచ్ బోర్డ్, బెల్ట్ అవసరం లేదు.



అయితే ఈ అమరికతో కూడిన యంత్రానికి దురదృష్టవశాత్తు తమిళనాడు ప్రభుత్వం అధికారికంగా గుర్తింపును ఇవ్వలేదు.

**కూలీల వ్యతిరేకత :**

ప్రభుత్వం అండదండలు లేకపోవడమే ఇతనికి లోటు. మరొక పెద్ద కారణం తమ గ్రామాల్లో ఉన్న కూలీలకు జయశీలన్ కనిపెట్టిన యంత్రం వల్ల వారికి జీవనోపాధి పోతుందనే భయం కూడా ఉండేది. కొందరు కూలీలైతే విరుద్నగర్‌లోని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్ళి ఈ యంత్రాన్ని వాడరాదని కూడా విజ్ఞప్తి చేసుకున్నారు. ఆ కలెక్టర్ వీరికి పెద్ద కంపెనీలను, ఇతర పాడి పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనుమతించినపుడు దీనిని ఆపాల్సిన అవసరం లేదని గుర్తు చేశాడు. దీనివల్ల ఉపాధి కోల్పోతామన్న దిగులు లేకుండా ఉత్పత్తిని పెంచే ప్రయత్నం చేసినట్లయితే కూలీలకు నష్టం జరగదని చెప్పాడు. అప్పటినుంచి కూలీల నుంచి ఎలాంటి వ్యతిరేకతను అతను ఎదుర్కోలేదు.

**లాభాలు ఆర్జించడం :**

ఈ కొబ్బరి వ్యాపారంలో ధరను మామూలుగా కాయల సంఖ్యను బట్టి కాక, సంచుల సంఖ్యను బట్టి ఇచ్చేవారు. జయశీలన్ కొబ్బరికాయల నారతీసి ఉండేవి కాబట్టి ఎక్కువ స్థలాన్ని ఆక్రమించేవి. (నిజానికి ఒక సంచిలో 60 నుంచి 65 వరకు ఉండవచ్చు. ఈ యంత్రం వల్ల ఇతడు 100 కాయల వరకు ఉంచేవాడు) ఈ రకంగా కూడా ఇతను 10 నుంచి 15 వేల వరకు తన వసూలును పెంచుకోగలిగాడు. ఈ రకంగా ఎక్కువ లాభాన్ని ఆర్జించగలిగాడు.

జయశీలన్ మొదట కూలీలకు రూ. 7-8 ఇచ్చేవాడు. వారు రోజుకు 1 గంటకు 200 చొప్పున 100 కాయల నారను తీసేవారు. కాని ఈ యంత్రం వల్ల వారు గంటకు 1250 కాయల వరకు నారను నిర్ణీత సమయంలో సులువుగా తీయగలుగుతున్నారు. కాబట్టి వారి కూలీ డబ్బు రూ. 10 కి పెంచాడు. ఈ పీచు తీయటం వల్ల ట్రాన్స్‌పోర్ట్‌లో వేయటం కూడా సులువుగా జాగ్రత్తగా చేరడం జరుగుతుండేది. మహిళలు కూడా ఈ పనిలో చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. శ్రమ తగ్గట,తో పాటు వారు కూర్చొని పనిచేస్తూ అనుకూలతతో ఉండేవారు. క్రమంగా వారి కూలీ రేటు కూడా పెంచబడింది.

ప్రస్తుతం జయశీలన్ ట్రక్కుల ద్వారా తన కొబ్బరి వ్యాపారాన్ని ఇతర రాష్ట్రాలయిన మహారాష్ట్ర, గుజరాత్ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు విస్తరింపజేశాడు.

భవిష్యత్ కార్యక్రమాలు :

జయశీలన్ ఇప్పుడు ఈ యంత్ర నాణ్యతను పెంపొందించే ప్రయత్నంలో ఉన్నాడు. దీన్ని 8 యూనిట్లతో కూడినదిగా నిర్మించి దీనికి పేటెంట్ తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఎనిమిది యూనిట్‌ల యంత్రాన్ని సుమారు రూ. 50 నుండి 60 వేల వరకు అమ్ముటకు ప్రణాళికలను తయారు చేసాడు. ఈ యంత్రాన్ని కనుగొన్న విషయం వ్యాపింపజేయాలన్నదే సంకల్పం. ఎందుకంటే ప్రపంచమంతటా లక్షలాది కొబ్బరి వ్యాపారస్తులు ఏ యంత్రం సహాయం లేకుండా ఇప్పటికీ వారి పాత పద్ధతులను అనుసరిస్తున్నారు కాబట్టి! భవిష్యత్‌లో వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ యంత్రాలు ఉపయోగించటం ద్వారా ఈ వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడుతాయని ఆశిద్దాం.

– అనువాదం : **డా. యం. ఉదయ**

●

## ఇలా చేస్తే బావుంటుందేమో..!?

**భాగ్యనగర డ్రైనేజీ సమస్య కొంతవరకు మెరుగు పరిచే ప్రయత్నంలో ఒక చిన్న ఆలోచన - వర్షాకాలంలో మ్యాన్‌హోల్ లో పడి మనుషలు, పశువులు చనిపోవడాన్ని నివారించేందుకు ఒక సిమెంటు అనుప జాలి బిగిస్తే ఈ ఆపద కొంతవరకు తగ్గుతుంది. పైన మూత తెరిచినా లోపలి జాలి ప్రమాదాన్ని ఆపగల్గుతుంది.**

## శుభాభివందనలు

మకరందానికుంది అత్యంత మాధుర్యం అన్నది ఆర్యోక్తి

యన్.ఐ.ఎఫ్. కుంది అంతకు మించిన మాధుర్యం అంటే కాదది అతిశయోక్తి.

పుష్పాల సొగసును చూడకుండా మకరందాన్ని సేకరించి ప్రజలకందించడమే 'హనీబీ' (తేనెటీగ) 'నేచర్'

భావి తరాలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడమే యన్.ఐ.ఎఫ్. 'ఫీచర్'

మకరందానికుంది ఔషధ గుణాల 'శక్తి' యన్.ఐ.ఎఫ్.కుంది ప్రజలను చైతన్యవంతులను చేయగల 'యుక్తి'

అందుకే అందుకోండి 'శుభాభివందనాలు'

మీ 'యన్.ఐ.ఎఫ్.' అభివృద్ధికి మా 'శుభాకాంక్షలు'.

**–శ్రీహరికృష్ణ,** యన్.ఐ.ఆర్.డి.

అనుభూతులు



# భూటాన్ శోధ్ యాత్ర

## అపూర్వ అనుభవాలు

అనువాదం : **రామకృష్ణమూర్తి**

**'శోధయాత్ర' ఒక మహత్తరమైన అనుభూతి. ఎన్.ఐ.ఎఫ్. ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పది రోజుల్లో 60-90 కి.మీ. పాదయాత్రలో అనేక మంది విశిష్ఠ వ్యక్తులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు, సంఘ సేవకులు పాల్గొన్నారు. గ్రామాలను సందర్శించడం, ప్రజల సాంప్రదాయక జ్ఞానాన్ని చర్చించడం, వారి సృజనాత్మక శక్తి యుక్తుల్ని వెలికి తీసుకు రావడం, ఎన్.ఐ.ఎఫ్. లాంటి సంస్థలున్నాయని వారికి తెలియజేయడమే ఈ శోధయాత్రల ముఖ్య ఉద్దేశ్యం.**


**భూటాన్‌లో జరిగిన ఒక శోధ యాత్ర లో పాల్గొన్న వారి అనుభవాలను ఆస్వాదించండి.**

ప్రకృతితో మమేకమైన భూతన స్వర్గం భూటాన్. ప్రశాంతమైన ప్రజా జీవనం, కాలుష్యనికి దూరంగా ఉండే జీవన తత్వం భూటాన్ సౌందర్యానికి మరింత మెరుగు పెట్టాయి. భూటాన్ శోధయాత్ర నేపథ్యంలో కలిగిన అనిర్వచ నీయమైన అనుభవాల సారం ఇది.

భూటాన్ గ్రామసీమలు మనోహ రంగా ఉంటాయి. అక్కడి ప్రజానీకం తీరుతెన్నులు వారి సంస్కృతి సంప్రదా యాలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. అక్కడి ప్రకృతి ఎంతో పరిశుద్ధమైనది. అందుకనే అక్కడి ప్రజానీకం మనసులు కూడా ఎంతో పరిశుద్ధంగా ఉంటాయి. కఠినమైన పర్వత ప్రాంత జీవితంలోనూ వారు ఆనందంగా ఉంటున్నారు. ప్రపంచమంతటా స్థూల జాతీయ ఉత్పత్తి, భయాలతో బాధపడుతుంటే భూటానీయులు మాత్రం స్థూల జాతీయ ఆనందాన్ని సాధించుకుంటు న్నారు. నిజానికి డబ్బులోనూ, చదువు లోనూ అసలైన ఆనందం రాదు. అది మన లోలోపలే ఉంటుంది. దీన్ని మనలో చాలామంది అంగీకరిస్తారు. భూటాన్‌లో ఇది చక్కగా అనుభవంలోకి వస్తుంది. శోధయాత్ర ఎంతో చక్కని అనుభవం. ఇది విద్యార్థులను ప్రకృతితో సన్నిహితం చేస్తుంది. ఎప్పుడూ కలుసుకోలేని వ్యక్తుల్ని కలిసే అవకాశాన్ని కలిగిస్తుంది.



నిజమైన ఆనందమంటే ఏమిటో అది ఎట్లా ఉంటుందో ఈ ప్రయాణం ద్వారా అనుభవంలోకి వచ్చింది. నిత్య జీవితంలోని అనేకమైన ఉద్రిక్తతలకు దూరంగా ఉండగలిగాను. మనం చూసే దృష్టితోనే ఆనందం ఆధారపడి ఉంటుందని




గుర్తించగలిగాను. అప్పటిదాకా నాలో ఆనంద స్వభావం లేదని కాదు. అయితే దాన్ని నేను అనుభవంలోకి తెచ్చుకోలేక పోయాను. భూటాన్‌లో లభించిన ఆనందం అమూల్యమైనది. అనిర్వచనీయమైనది.

**– అర్పణ గుప్త.**

తింపుకు వెళ్ళే దారిలో ఒక ఇంద్ర ధనస్సును చూశాను. నిజంగా నాకెంత గొప్ప అనుభవం కలిగిందంటే – నేను ఆ ఇంద్ర ధనుస్సు క్రిందనే నిలబడ్డానా అనిపించింది. అంత గొప్ప దివ్యమైన అనుభవం నాకు ఇదివరలో కలుగలేదు. ఇంద్ర ధనస్సు మన కళ్ళముందు నిలబడుతుందని చిన్నప్పుడు చెప్పుకున్న కథలు, కలలు నిజమయ్యాయా? అనిపిస్తుంది. ప్రయాణాలు, పర్యటనలు గొప్ప అనుభవాన్ని కలిగిస్తాయి. జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. గతంలో పాహియాన్ హుయాన్‌సాంగ్ వంటి యాత్రికులు ఎన్నో పర్యటనలు చరిపారని చరిత్ర పుటలు చెబుతున్నాయి.

**–వీరనాయక్.**

సాంప్రదాయ పరిజ్ఞాన పరిరక్షణ, సాంస్కృతిక విలువల్ని కాపాడుకోవడం అనే అంశాలు ఇటీవలి కాలంలో బాగా చర్చనీయాంశాలు అవుతున్నాయి. అయితే ఈ అంశాల్ని భూటాన్ వాసులు నిత్య జీవితంలో నిజం చేస్తున్నారు. నా ఆలోచనలు బాగా విస్తరించాయి. భూటానీల సాంస్కృతికమైన అవగాహన ఎంతో గొప్పది. కాలుష్యానికి వారు ఎంతో దూరంగా ఉంటారు. ఇది భారతీయ సాంస్కృతిక విలువలకు బాగా సన్నిహిత మైన అంశం.



**– నిధి జైన్.**

సామాజిక విలువలు భూటాన్‌లో బలంగా దర్శనమిస్తాయి. కుటుంబ జీవనం అక్కడ ఎంతో పటిష్టంగా ఉంది. సమాజ నిర్మాణంలో వారు కుటుంబాన్ని కీలక భాగంగా పరిగణిస్తారు.


**– నిరంజన్ రావు**

ప్రకృతిలో భూటానీయుల తాదాత్మ్యత నన్ను సమ్మోహనపరిచింది. నిలకడతో కూడిన అభివృద్ధిని సాధించడం లోని అసలు రహస్యం ఇది. చ ఎట్లు, నదీ నదాల వంటివి బౌద్ధ సంస్కృతిలో స్థానిక దేవతలుగా గుర్తింపబడతాయి. ఈ క్రమంలో ప్రకృతిపట్ల ఆరాధన, బాధ్యతాయుత భావనలు బలపడతాయి.

**– అమిత్ అంబుజ్**

# మన తెలుగు 'ఇన్నోవేటర్స్'


విశాఖవాసి ఎస్.వి. సత్యనారాయణ మస్తిష్కానికి పదును ఎక్కువ. కొత్త ఆలోచనలు ఎప్పుడూ మదిలో



ఎస్.వి. సత్యనారాయణ


మెదులుతుంటాయి. శాస్త్ర విజ్ఞానాలపై వీరి అకుంఠిత దీక్ష శ్రమల ఫలితంగానే రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. వీరు రైలులో ప్రయాణం చేస్తున్నా, మొబైల్‌కు చార్జర్ లేదని డి.ఆర్.ఎన్.ని సంప్రదించారు. షార్ట్ సర్క్యూట్ అవుతుందనే సమాధానంతో తృప్తి చెందక, పరిశోధనలను ముమ్మరం చేశారు. ఎవరైనా మొబైల్‌ను దొంగిలిస్తారనుకుంటే, ముందుగా పసిగట్టేందుకు ఒక సాధనాన్ని కనుగొన్నారు. సెల్ కంపెనీ నోకియాతో ఒప్పందం చేసుకున్నారు. వీరి పరిశోధనల అంశం 'ది హిందూ' దినపత్రికలో 17-10-2006న ప్రచురితమైంది. వీరి పరిశోధనా ఖ్యాతి మరింత విస్తరించటంతో వీరు హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో కన్వర్స్ అనే సంస్థను ప్రారంభించారు.

హిమాంశురాయ్ - పేరు చూస్తే ఏదో బెంగాలీవాడు అనుకునేరు. నల్గొండ వాస్తవ్యుడు. స్థానికంగా ఫ్లోరోసిస్ బాధితులు ఎక్కువగా ఉన్న జిల్లా. చింతపండు పులుసు సేవిస్తే ఫ్లోరోసిస్ మటుమాయమని చిట్కా చెప్పే హిమాంశు రాయ్‌కి, పట్టుమని నాలుగు పదుల వయస్సు కూడా లేదు. రైతులు పురుగు మందులపై అధికంగా ఖర్చు చేస్తున్న తరుణంలో తక్కువ ఫ్యూయల్ ఖర్చుతో ఓ స్ప్రేయర్‌ను రూపొందించారు. ఉచిత విద్యుత్ అందిస్తున్న తరుణంలో స్ప్రేయర్‌ను తక్కువ ఖర్చుతో విక్రయిస్తుందన్న నిర్ణయానికి వచ్చాడు. చేపల చెరువులు, రొయ్యల చెరువులకు రైతులకు అందుబాటుగా ఓ సాధనాన్ని కనిపెట్టాడు. ఎల్.పి.జి. సిలిండర్ల సహాయంతో నీరు తోడే ప్రక్రియకు పూనుకుంటే వంటగ్యాస్‌ను



హిమాంశురాయ్

ఇతర పనులకు వాడరాదు. ఉచిత కరెంట్ అన్ని వేళలా అందుబాటులో లేదు. చేపల చెరువుల రైతులు శ్వాకోశ వ్యాధులకు




పరమ హంస

గురవుతున్నారు. ఎల్.పి.జి. గ్యాస్‌ను రైతులకు అందుబాటులోకి తెస్తే చాలా మేలు కలుగుతుందంటారు హిమాంశురాయ్.

హిమాంశురాయ్‌కి భీమవరంకు చెందిన పరమహంస తోడు లభించడంతో ఈ ప్రయోగాలు దిగ్విజయంగా చేయగలిగారు.

సంగారెడ్డి జిల్లాకి చెందిన కిషన్ పవార్ బుర్రకు పదునే పదును. టీచర్‌గా పనిచేస్తున్నా, ఎప్పుడూ ఆలోచనలు వెంటాడుతూనే ఉంటాయి. తండ్రి ఆయుర్వేద వైద్యుడు. కిషన్ ఆయుర్వేదం, హోమియోలలో కూడా ప్రావీణ్యం సాధించారు. జాజికాయ గంధం పిల్లల విరేచనాలను తగ్గిస్తుంది, ఆముదం స్త్రీలు గర్భాన్ని ధరించకుండా చేస్తుంది. ఇవన్నీ పవార్ చిట్కాలు. మృదుభాషి, ఎన్నడూ వ్యర్థ ప్రసంగాలు చేరు. స్కూలు పిల్లల పుస్తకాల బరువుకు పరిష్కారం కనుగొన్నాడు. స్వానుభవంతో ఓ ఫైలును తయారు చేశాడు. స్పైరల్ టెక్స్ట్ బుక్ ఉండాలి. దానిలో పాఠ్యాంశాలను సైన్స్,

ఇంగ్లీష్, హిస్టరీ పుస్తకాల నుండి ఒక్కో పాఠాన్ని తీసి ఫైలులో పెట్టాలి. దానితో తెల్ల కాగితాలు జత చేయాలి. స్కూలు పిల్లలు ఆ ఫైల్‌ని తీసుకొస్తే చాలు. ఇక పుస్తకాల మోత బంద్. కొబ్బరి, మామిడి, జామ, కమలా ఇలా అన్ని పళ్లూ కోయవచ్చు అవి క్రిందకు రాలతాయి. కానీ చింతకాయ పండిన తర్వాత కూడా రాలదు. రైతులు చింత వేస్తే వారికి చింతలే. ఆదాయం పూర్తిగా రాదు. ఎందుకంటే పెద్ద చెట్లు ఎక్కి కోయటం కష్టం. చింతకాయలు కోయటానికి ఓ సాధనాన్ని కనుగొనాలంటాడు. కారులో ప్రయాణం చేస్తే, బంపర్, (ఎత్తు దిమ్మలు) వస్తే స్టీరింగ్, గుండెకు తగులుతుంది. స్టీరింగ్ తగలకుండా మృదువుగా తాకేందుకు ఓ



కిషన్ పవార్

సాధనం లేదా బంపర్ వచ్చే ముందు సిగ్నల్ తెలియజేస్తే బాగుంటుందంటాడు. ఒకవేళ ఇంజన్, భోగీ పట్టాలు తప్పితే, ఓ సిగ్నల్ పరికరాన్ని ఇంజన్, భోగీలలో అమరిస్తే ముందు హెచ్చరిక కారణంగా మరింత నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టవచ్చు అంటాడు. కంది చెట్లకు పురుగు పడితే, పురుగు మందుల కోసం అనవసర ఖర్చు చేయనక్కర్లేదు అంటాడు. సింపుల్‌గా మొక్క గట్టిగా ఊపితే పురుగులు వాటంతట అవే రాలితే మట్టు పెట్టవచ్చంటాడు. వృద్ధులు టాయ్‌లెట్‌కు వెళితే లేవటం కష్టం అవుతుంది. వారు తేలికగా లేవటానికి హైహీల్స్‌తో పాదాలు ఆనించేట్లు రాళ్ళను అమర్చవచ్చుట. ఇలా కిషన్ పవార్ ఆలోచన పరంపరలకు హద్దూ, ఆపూ ఉండవు. తీవ్రవాదులు బస్‌లో ప్రయాణం చేస్తే వారి వేలిముద్రలు పడేట్లు ముందు జాగ్రత్తగా సిగ్నల్ ●

## పల్లెతెలివి


# వరిలో 'తెల్లపురుగు' నాశనకారి కొడిశె

రైస్ హిస్పా (తెల్లపురుగు) అనే వరి వ్యాధి పంట వినాశనకారి. ఈ వ్యాధివల్ల ఆసియా ఖండపు దక్షిణ, ఈశాన్య ప్రాంతాలలో విపరీతమైన నష్టాలు కల్గుతున్నాయి.

మన్యం సీతారామన్ గారు ఆంధ్రప్రదేశ్ చెందిన గ్రామీణ రైతు. వీరు 'రైస్ హిస్పా' మీద ఎన్నో ప్రయోగాలు చేసి కొంతవరకు ఆశించిన ఫలితాన్ని సాధించారు. గత 12 సంవత్సరాలుగా 'కొడిశె' అనే విషపాదు మీద పరిశోధనలు జరిపి కొంగ్రొత్త ఫలితాలను సాధించారు.

శ్రీ సీతారామన్ తమ తండ్రిగారి వద్ద ఈ మొక్కల గురించి తెలుసుకున్నారు. పశువుల కాపరిగా పనిచేసే వీరి తండ్రి ఒక కోయజాతికి చెందినవారు. తూర్పుదిశ వైపు పెరిగే ఈ మొక్కల ఆకుల పసరులతో మనుష్యుల ప్రాణాలు మరియు జంతువుల ప్రాణాలను నయం చేసేవారు. అంతేగాక ఆ చెట్టు బెరడును ముద్దగా చేసి పెంపుడు జంతువుల గాయాలను నయం చేసేవారు.

ఒకసారి సీతారామన్ గారు పంట కాలువలలో ఈ 'రైస్‌హిస్పా' ఎండిపోయి నీళ్లలో తేలిరావడం గమనించారు. ప్రక్కనే ఆ విష మొక్క ఆకులు కూడా ఉండటంతో ఆ ఆకులే దానికి కారణం కాబోలు అనుకుని, మరికొన్ని



ప్రయోగాలు చేసి ఆయన తన అనుమానాల్ని ధృవీకరించుకున్నారు. ఈ ఆకుల వసరులు వాడటం వల్ల రైతులు పంటకోసం వెచ్చించే క్రిమి నాశనకారులైన రసాయనాలు, మందుల ఖర్చు కూడా పెద్ద మొత్తంలో తగ్గుతుందని తెలుసుకున్నారు.

శ్రీ సీతారామన్ రెండున్నర ఎకరాల పొలం కల్గిన ఒక సన్నకారు రైతు. అందులో రెండెకరాలు వరి పంటకు కేటాయించి, లాభాలను పొందాలని మిగతా అర ఎకరంలో నువ్వులు, వేరుసెనగ లాంటివి పెంచాలి అనుకున్నారు. వీరి భార్య రక్తమ్మ భర్తకు అన్ని విధాలుగా సహకరిస్తారని, ఈ 'కొడిసె' మొక్కలు ఎలా, ఎక్కడ పెంచాలో సూచిస్తారని ఎంతో ఉత్సాహంగా చెప్పారు.

ఈ మొక్కలు, చెట్లు మన దేశంలోనే కాక, ఆఫ్రికా, మలేషియాల్లో కూడా పెరుగుతాయి. ఇక్కడ మనం ముఖ్యంగా గమనించదగిన విషయం, ఈ వ్యాధి మొదలయిన వెంటనే ఈ ఆకుల ప్రయోగం ఫలితం ఇస్తుంది. వ్యాధి ముదిరితే మనకు నిరాశాజనకమే అని భావిస్తున్నారు.

శ్రీ సీతారామన్ గారికి ఇంటర్నేషనల్ ఫార్మ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ వారు రోములో జరిగిన అంతర్జాతీయ పోటీలో మార్చి 2000న మూడవ బహుమతి ఇచ్చి సత్కరించారు.

అనువాదం : **శ్రీమతి అరుణ గణేశం**

సృజనాత్మక వ్యక్తిత్వం

స్ఫూర్తిదాయక మహిళ

# గంగాబెన్ రాంజీబాయి మక్వానా

అనువాదం : డా. జి. బాల శ్రీనివాస మూర్తి.

ఐదేళ్ళ పసి ప్రాయంలోనే గంగాబెన్ తల్లిదండ్రులు చనిపోయారు. తన మేనమామ గారింటికి ముంబాయి వెళ్ళిపోయిందామె. గతంలో ఏర్పడిన భయంకరమైన కరువు కోరల నుండి తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో గంగాబెన్ మేనమామ ముంబాయి చేరుకున్నాడు. అక్కడ ఒక కార్యాలయంలో బంట్రోతు ఉద్యోగం సంపాదించాడు. పద్దెనిమిదేళ్ళ ప్రాయం వచ్చేదాకా గంగాబెన్ మేనమామ ఇంట్లోనే గడిపింది. అటు తర్వాత రాంజీబాయ్ మక్వానాతో గంగాబెన్ పెళ్ళి జరిగింది. వివాహానంతరం కూడా గంగాబెన్ ముంబాయి లోనే ఉంది. మరో ఆరేళ్ళ తర్వాత ఆమె అత్తగారి తరపువారు గంగాబెన్‌ను గుజరాత్‌కు తీసుకొని వచ్చారు. అప్పటికి ఇంకా గుజరాత్ కరువు వీడనలోనే ఉంది. పరిస్థితులు భయంకరంగా ఉన్నాయి. చిన్నవాడు తన మేనమామ చెప్పిన కరువు కథలు గంగాబెన్‌కు గుర్తుకు వచ్చాయి.

గంగాబెన్ కుటుంబం ఈ కరువు బారినుండి బయట పడాలనుకుంది. వారు సూరత్ నగరానికి వలస వచ్చారు. ఇక్కడే గంగాబెన్ జీవితం కొత్త మలుపు తిరిగింది. ముంబాయి మహానగర వాతావరణం అలవాటైన గంగాబెన్ ఇప్పుడు పత్తి చేలల్లో పని చేయవలసి వచ్చింది. వీరి కుటుంబం కొహాడ్ గ్రామంలో స్థిరపడ్డారు. వ్యవసాయ రంగంలో ఆమె 64 సంవత్సరాల పాటు అపూర్వమైన కృషి సాగించింది. గతంలో సెంటు స్వంత భూమిలేని ఆ కుటుంబానికి ప్రస్తుతం 75 ఎకరాల భూవసతి ఉంది.

నిరింద్రియం (ఇనార్గానిక్)



వ్యవసాయ పద్ధతులపై గంగాబెన్ నిశితమైన విమర్శలు చేస్తారు. "చూడండి ఎక్కడ చూసినా మందులే, భూమిలో మందు, నీటిలో మందు, ఈ మందుల ప్రభావం పంట పొలాలమీద, జంతువులమీద, మనుష్యుల పైనా చాలా తీవ్రంగా ఉంటుంది" అంటూ ఒక గుజరాతీ జానపద గీతాన్ని పాడారు గంగాబెన్.

మందులు, మాత్రల వినియోగం కారణంగా ప్రజానీకం ఆరోగ్య స్థోమత అంతకంతకూ దిగజారిపోతోందని గంగాబెన్ గట్టిగా చెబుతారు. "నిరోధక శక్తి సన్నగిల్లి పోతోంది. జీవిత కాలం తగ్గిపోయింది. మనుషులే కాదు, జంతువులు సైతం వెనకటి శక్తి సామర్థ్యాలతో పని చేయటం లేదు" అంటారామె.

గంగాబెన్ వయస్సు శత వసంతాలు దాటింది. ప్రస్తుతం ఆమె 107 వ సంవత్సరంలో ఉంది. ఈ వయసులోనూ దంతాలు దెబ్బతినలేదు. గట్టిగా రాటుదేలినట్టు ఉన్నాయి. మరీ చల్లగా, మరీ వేడిగా ఉండే ద్రవాన్ని ఏనాడు తాను స్వీకరించలేదనీ, అదే తన దంత ఆరోగ్యమనీ రహస్యమనీ ఆమె చెబుతారు.

**గంగాబెన్ దేశం నలుమూలల్లో పర్యటించారు. బద్రీనాథ్, కేదారనాథ్, హరిద్వార్, కాశీ, రిషీకేష్, రాజ్‌ముల్లా, లక్ష్మణ్ ఝూలా లతో పాటు హిమాలయాల్లో ఎనిమిది తరాల సాధువులు తనకు తెలుసు. వెండి, రాగి, కంచు, ఇనుము, ఉక్కు, అల్యూమినియం వంటి వివిధ లోహాలతో తయారైన కరెన్సీల్ని చూశారు. తులం వెండి ఒక నాణేనికి, తులం బంగారు పని రూపాయలకి దొరికిన రోజులు కూడా ఆమెకు తెలుసు. స్వగ్రామంలో ఆమె ఒక భజన మండలి స్థాపించారు. భజన మండలి ప్రతినెలా కొంత మొత్తంలో విరాళాన్ని సేకరించి బ్యాంకులో భద్రపరుస్తుంది. దీన్ని అవసరాల్లో ఉన్న వారికి ఋణ రూపంలో పంపిణీ చేస్తుంది.**

రెండేళ్ళ క్రితం వరకు గంగాబెన్‌కు తేనీటి (టీ) రుచి తెలియదు.

గంగాబెన్ దేశం నలుమూలల్లో పర్యటించారు. బద్రీనాథ్, కేదారనాథ్, హరిద్వార్, కాశీ, రిషీకేష్, రాజ్‌ముల్లా, లక్ష్మణ్ ఝూలా లతో పాటు హిమాలయాల్లో ఎనిమిది తరాల సాధువులు తనకు తెలుసు. వెండి, రాగి, కంచు, ఇనుము, ఉక్కు, అల్యూమినియం వంటి వివిధ లోహాలతో తయారైన కరెన్సీల్ని చూశారు. తులం వెండి ఒక నాణేనికి, తులం బంగారు పని రూపాయలకి దొరికిన రోజులు కూడా ఆమెకు తెలుసు. స్వగ్రామంలో ఆమె ఒక భజన మండలి స్థాపించారు. భజన మండలి ప్రతినెలా కొంత మొత్తంలో విరాళాన్ని సేకరించి బ్యాంకులో భద్రపరుస్తుంది. దీన్ని అవసరాల్లో ఉన్న వారికి ఋణ రూపంలో పంపిణీ చేస్తుంది.

గంగాబెన్ గ్రామస్తులకు ప్రకృతితో గాఢమైన అనుబంధం ఉంది. గాలివాటును వారు ఇట్టే పసిగట్టగలరు. దీంతో పంటల గురించి చక్కని వ్యూహరచన చేయగలుగుతున్నారు. ఈ విషయంలో గంగాబెన్ అందించిన మార్గదర్శకత్వమే వారికి దారిని చూపింది.

గాలివాటును గమనించి గంగాబెన్ వెల్లడించే విశేషాలు ఎంతో ఆసక్తిదాయకంగా ఉంటాయి. వైశాఖ మాసం మూడవ రోజున నైరుతి వైపు నుండి గాలి వచ్చినట్టయితే ఆ ఏడాది ఋతుపవనాలు బ్రహ్మాండంగా ఉంటాయని లెక్క.

గత కాలపు ఆహారపు అలవాట్లను ఆమె గుర్తు చేసుకున్నారు. పాలు, పాడి ఉత్పత్తుల్ని గతంలో బాగా ఆరగించేవారని, మరపట్టే పద్ధతి కూడా చేతి ద్వారానే జరిగేదనీ ఆమె చెబుతున్నారు. విద్యుత్ పిండిమరలు రుచిని దెబ్బ తీశాయన్నది గంగాబెన్ అభిప్రాయం. ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతోందని అంటున్నారు. కరువు కాలంలో ఆకులు అలములతో కడుపు నింపుకున్నామని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. గంగాబాయి జీవితం వంద వసంతాల అనుభవసారం. అపారమైన ఈ అనుభవాలు ఎన్నెన్నో విలువైన సత్యాలను ప్రబోధిస్తాయి. ●



## పుట్టగొడుగులతో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నివారణ

పశువులలో తరచుగా కనిపించే ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నివారణకు నీలగిరి కొండల్లో నివసించే గిరిజన సోదరులు అనాదిగా తమ పశువులకు మేతలో రెండు గుండ్రంగా, బంతి ఆకారంలో ఉన్న పుట్ట గొడుగులను కూడా తినిపిస్తారు. సాధారణంగా ఫుట్ అండ్ మౌత్ వ్యాధి చలికాలంలో ఎక్కువగా సోకుతుంది. పుట్టగొడుగులు వర్షాకాలం తరువాత సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో దొరుకుతాయి. చలికాలంలో వినియోగం కొరకు ఈ పుట్టగొడుగులను ఎండబెట్టి నిల్వ ఉంచుకుంటారు. మీరు కూడా ఈ గిరిజన పద్ధతులను పాటించి తక్కువ ఖర్చుతో ఈ వ్యాధి నుండి మీ పశువులను కాపాడుకోండి.



ముందడుగు

# మబ్బుచాటు ప్రభ - గ్రామీణ ప్రతిభ

**ఆయన్ను కదిలిస్తే చాలు ఏ పంటకు ఏ మందు పిచికారి చేయాలో, ఏ ఎరువు ఎంతమేర వేయాలో, ఏ పంట ఎక్కువ దిగుబడి నిస్తుంది అనే కబుర్లే. నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తూ వచ్చిన రైతు శ్రీ అన్నారావు. సైన్స్ ప్రసాదిం చే ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు అందించి, వాటి ప్రయోగం వలన గ్రామం లాభించాలన్న దీక్షతో తన పొలం లో ప్రక్రియలు చేసి, లాభ నష్టాలను భరించి, రైతులకు మార్గదర్శకత్వంలో కొన్ని ఉదాహరణలు - పాయల నాటు, అన్నారావు వడ్లు వగైరాలు.**

**బి.ఎస్సీ. చదివినా తాను ఎంతో ఇష్టపడే వ్యవసాయ రంగంలోనే స్థిర పడాలనే ఆలోచనతో ఉద్యోగ ప్రయత్నాలు చేయక, స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్న ఈ ఆదర్శ రైతు ఎల్కతుర్తి మండలం, దండేపల్లి గ్రామానికి చెందిన వర్దెల్లి అన్నారావు తో హనీబీ ప్రతినిధి శ్రీ రవికుమార్ ఇంటర్వ్యూ విశేషాలు.**

**ప్ర. అన్నారావుగారు మీరు డిగ్రీ చదివి కూడా వ్యవసాయ రంగానికి ఎందుకు రావాల్సి వచ్చింది?**

జ. మాది వ్యవసాయ కుటుంబం కాబట్టి, వ్యవసాయ రంగంలో శాస్త్ర సాంకేతిక పద్ధతులను అమలు పరచి వ్యవసాయ రంగంలో అభివృద్ధి, అధిక దిగుబడి తేవాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ రంగంపై మొగ్గు చూపాను.

**ప్ర. మీకు కొత్త విషయాలు కనుగొనాలనే ఆసక్తి ఎందుకు కలిగింది?**

జ. నేను వ్యవసాయ రంగానికే సంబంధించిన పుస్తకాలు గాని, శాస్త్రవేత్త లను కలువడం కాని చేస్తుంటాను. దాంతో కొత్త విషయాలను తెలుసుకోవాలనే వ్యవసాయ రంగంలో ప్రయోగం చేసి కొత్త వంగడాలను వాడి అధిక దిగుబడి సాధించడం, ఇతర రైతుల ప్రోత్సాహం కూడా ఆసక్తి కలిగేందుకు దోహద పడ్డాయి.

**ప్ర. సాంప్రదాయమైన వ్యవసాయ రంగంలో మనం గుర్తించని ఎన్నో అమూల్యమైన విషయాలు ఉన్నాయి అంటారు కదా? వాటిని మీరు ఏమైనా గుర్తించారా?**

జ. కొన్ని గుర్తించాను. వరిలో గాలిదారులు తీసే ప్రక్రియ రూపొందించి రైతుల ద్వారా ఆచరింపజేస్తున్నాను. ప్రతి పైరులో వృక్ష రసాయనాలు, జీవ నియంత్రణ రసాయనాలు, లింగాకర్షణ బుట్టలు వాడటం, దీపపు ఎరలు అమర్చటం వ్యాప్తిలోకి తెచ్చాను.

**ప్ర. మీరు కనిపెట్టిన క్రొత్త పద్ధతి రైతులకు ఉపయోగ పడుతుందని అనుకుంటున్నారా?**

జ. తప్పకుండా ఉపయోగ పడు తుంది. తోటి రైతులు నా వంగడాలను వాడటం ద్వారా అధిక దిగుబడి పొందడం జరిగింది. మా ఊళ్ళో విత్తనం అందుబాటులో ఉన్నప్పటికీ, కొందరు జగిత్యాల, వరంగల్ వెళ్ళి ఆ విత్తనాలను తెచ్చి అధిక దిగుబడి పొందుతున్నారు.

**ప్ర. కొత్త అంశాన్ని కనుగొనడం ద్వారా మీరు పొందిన అనుభవం ఎటువంటిది?**

జ. కొత్త అంశాన్ని కనుగొనడం నాకు చిన్నప్పటినుండి ఉత్సాహం. నా పొలంలో దాని ప్రయోగం చేసిన తర్వాతనే రైతులకు వివరించి చెప్పడం ద్వారా అందరు రైతులుదాన్ని పాటించటం జరిగింది. పత్రికలు, మీడియా మొదలైన ప్రసార



సాధనాలు నా వెన్నంటే ఉంటూ నన్ను ప్రోత్సహించే విధంగా పత్రికల ద్వారా ప్రచారాన్ని కలిగించడం, దీనితో ఉత్తమ రైతుగా అవార్డు రావడం నన్ను గ్రామ ప్రజలు సర్పంచిగా ఎన్నుకోవడం ఇవన్నీ మరువలేని అనుభూతులు.

**ప్ర. మీరు వ్యవసాయ క్లబ్‌ని ఏర్పాటు చేయడంలో మీ ఉద్దేశ్యం?**

జ. గ్రామంలో చాలామంది రైతులకు కొత్త వంగడాల గురించి శాస్త్ర సాంకేతికాల గురించి అవగాహన ఉండదు కాబట్టి మా గ్రామంలో కొంత మంది రైతులం కలిసి ఒక బృందంగా ఏర్పడి ఒక క్లబ్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. శాస్త్రవేత్తల దగ్గరికి వెళ్ళడం, వ్యవసాయ అధికారులతో మాట్లాడడం, కొత్త వంగడాలను గురించి రైతులకు వివరించడానికి ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశాం.

**ప్ర. మీరు కనిపెట్టిన కొత్త అంశాలు ప్రత్యక్షమైన ఫలితాన్ని అందించ గలిగాయా?**

జ. వరంగల్‌లో 14 వంగడాల పొలాలకు రైతులను, శాస్త్రవేత్తలను తీసుకెళ్ళడం వారికి వివరించడంతో దిగుబడిలో ఎకరాకి 5 బస్తాల చొప్పున అధిక దిగుబడిని పొందడం జరిగింది. •

## కేరళకు చెందిన ఎం.జె. జోసఫ్ సృష్టి

# కొబ్బరి చెట్టుకు మెట్లు

కొబ్బరి చెట్లు కోస్తా తీర ప్రాంత ప్రజానీకానిక కల్పవృక్షం. ప్రతి ఇంట్లో, ప్రతి పొలంలో, విడివిడిగాను, తోటలు గాను బారులు తీర్చి హుందాగా, ఎత్తుగా నిలబడి కన్పిస్తాయి. కొబ్బరికాయ కోయడానికి గ్రామీణ ప్రజలు అవలీలగా చెట్లు ఎక్కడానికి ఎన్నో రకాల ప్రయోగాలు చేస్తూనే వున్నారు. అలాంటిదే ఒక వినూత్న ప్రయోగం కేరళ రాష్ట్రానికి చెందిన ఎం.జె. జోసఫ్ విజయవంతంగా చేశారు.

రైతు కుటుంబంలో పుట్టిన జోసఫ్ చిన్న నాటినుండి కొబ్బరి తోటల్లో పెరిగి, కొబ్బరి చెట్లు ఎక్కడంలో వున్న కష్టాలను చూస్తూ, మెట్లు ఎక్కినంత సులభంగా కొబ్బరి చెట్టును ఎక్కేలా ఒక సాధనాన్ని తయారు చేస్తే బాగుంటుం దన్న ఒక బలీయమైన కోరికతో ఎన్నో సంవత్సరాలు శ్రమించి, చివరికి ఒక వినూత్నమైన, అత్యంత సులభతరమైన, అనాయాసంగా వాడగలిగిన 'కొబ్బరిచెట్టు మెట్టు' తయారు చేయగలిగారు. ఈ మెట్లను ఆడా, మగా, చిన్న, చితకా తేడా లేకుండా ఎవరైనా సునాయాసంగా వాడి ఎలాంటి శ్రమ లేకుండా క్షేమంగా, సులభంగా ఎంత ఎత్తయిన కొబ్బరి చెట్టునైనా కేవలం రెండు నిమిషాల్లో ఎక్కవచ్చు. అంతకన్నా తక్కువ సమయంలో దిగనూ వచ్చు.


వర్షాకాలంలో కూడా సునాయా సంగా ఎక్కవచ్చు, దిగవచ్చు. పురుగు



మందులు వాడటానికి కూడా ఈ మెట్లను సులభంగా వినియోగించుకోవచ్చు.

ఈ కొబ్బరిచెట్టు మెట్లను యన్.ఐ.ఎఫ్. పేటెంట్ హక్కులకై దరఖాస్తు చేసింది. ప్రొఫెసర్ అనిల్ గుప్తా గారు యం.ఐ.టి. (అమెరికా)లో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

"చంద్రునిపైకి వెళ్ళడానికి ప్రపంచమంతా అమెరికా రావాలి. కానీ, కొబ్బరి చెట్టును సునాయాసంగా ఎక్కడానికి మీరంతా భారతదేశం రావాలి" అవును కదూ.



# అవరోధాలను దాటి అన్వేషణల తీరాన్ని చేరిన కాంబ్లి

అనువాదం : **డా. జి. బాల శ్రీనివాస మూర్తి**

నలభై ఎనిమిదేళ్ళ భరత్ శ్రీరంగ్ కాంబ్లి జీవితం వడ్డించిన విస్తరి కాదు. మహారాష్ట్రలోని బర్సీ జిల్లాలో చదువురాని వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన కాంబ్లి ఆర్థిక ఇబ్బందుల వల్ల అర్ధాంతరంగానే చదువుకు స్వస్తి పలికారు. తొమ్మిదవ తరగతి వరకు మాత్రమే చదివిన కాంబ్లిలో అద్భుతమైన ప్రతిభా పాటవాలు వున్నాయి. కొత్తదనాన్ని సాధించాలనే తపన పుష్కలంగా ఉంది. నిరంతరం జీవితంలో సంఘర్షిస్తునే తన ప్రతిభా పాటవాల్ని చాటుకున్న భరత్ శ్రీరంగ్ కాంబ్లి జీవన రేఖలు ఈ వ్యాసంలో చూడండి.

బీద కుటుంబంలో జన్మించినందుకు భరత్ శ్రీరామ్ కాంబ్లి ఎంతమాత్రం బాధపడలేదు. చిన్నతనంలో పూట గడిచేందుకే తిప్పలుపడేవాడు. ఆర్థిక బాధల కొరతతో ఆయన తల్లిదండ్రులు తరచూ కీచులాడుకునే వారు. ఈ నేపథ్యంలో తండ్రి ఒకనాడు చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయాడు. అప్పుడు కుటుంబాన్ని పోషించే భారం తల్లిపై పడింది. ఆమె కూలీ పని చేస్తూ ఆ కుటుంబాన్ని పోషించింది. కాంబ్లి తన చిన్ననాడు ఎన్నో చిన్న చిన్న ఉద్యోగాలు చేశాడు. తల్లికి చేదోడు వాదోడుగా ఉన్నాడు. కరెంట్ మోటార్లు, ఇంజన్లు రిపేరు చేసే దుకాణాల్లో కొన్ని రోజుల పాటు పనిచేశాడు. ఈ సందర్భంగా వాటి రిపేర్లను ఎంతో ఆసక్తితో పరిశీలించేవాడు. 1976లో ఓ ఇంటివాడయ్యాడు. మరుసటి సంవత్సరమే గోరాలోని బోగ్లే టెక్స్‌టైల్స్ మిల్‌లో పనికి కుదిరాడు.

లైన్‌మెన్లు, ఫిట్టర్లతో కలిసి కాంబ్లీ పనిచేసేవాడు. ఒకరోజు మిల్లులోని సెన్సర్ (ఫొటో సెన్సర్) మొరాయించింది. దీంతో మిల్లులో పని ఎక్కడికక్కడే ఆగిపోయింది. మిల్లు యజమాని రిపేరుకోసం సాంగ్లి పట్టణం నుండి ఇంజనీరును రప్పించాడు. కాంబ్లీని ఆ ఇంజనీరుకు సహాయకుడిగా నియమించారు. ఇలా రెండుమూడు సార్లు జరిగింది. ఈ రెండుమూడు సందర్భాల్లో కాంబ్లీ రిపేరు తీరును జాగ్రత్తగా చూశాడు. దీనిలో మోటారు రిపేరింగ్ ఎట్లా ఉంటుందో అతడికి బాగా అర్థమైంది. మరోసారి సెన్సర్ చెడిపోయింది. అప్పుడు



దాన్ని రిపేరు చేసేందుకు కాంబ్లి సిద్ధమయ్యాడు. ఇంజనీరును పిలవాల్సిన అవసరం లేదని తాను రిపేరు చేయగలననీ యజమానితో చెప్పగా అతను అంగీకరించాడు. ఆశ్చర్యం! కాంబ్లి చేసిన ప్రయత్నం సఫలమైంది. సెన్సర్ బాగు పడింది. అయితే మిల్లులో చీకటి మూలాన ధూళి దుమ్ముల మధ్య పని చేయడం వల్ల ఆయనకు ఆస్తమా చుట్టుకున్నది. అది విపరీతంగా బాధించే వ్యాధి. కాంబ్లీ గోవా వదిలి ఇంటిదారి పట్టారు. నాలుగేళ్ళు చికిత్స పొంది ఆరోగ్యవంతుడు అయ్యాడు. మందు మొక్కల ఔషధాలతో ఆయనను చుట్టుకున్న ఆస్తమా వ్యాధి నివారణ జరిగింది.

కాంబ్లి పాఠశాలలో పెద్దగా చదవలేదు. కానీ, భౌతిక శాస్త్ర గ్రంథాల పట్ల ఆయనకు బాల్యం నుండే మక్కువ ఉండేది. పసితనంలో ఏర్పడ్డ ఆసక్తిని ఆయన ఏనాడూ విడిచిపెట్టలేదు. ట్రాన్సిస్టర్లు, వాల్వులు బాగు చేయడం నేర్చుకున్నాడు. బర్సి తాలూకాలో ఒక ఎలక్ట్రీషియన్ దుకాణంలో ఉద్యోగంలో చేరాడు.

బర్సీలో స్థిరపడాలని నిశ్చయించుకున్న కాంబ్లికి ఎన్.డి. గూడే అనే ఉపాధ్యాయుడి సహాయం లభించింది. ఆయన సిఫారసు మేరకు ఖైరాడ్ గ్రామస్తుడు అజయ్‌నాథ్ బిర్లే కాంబ్లికి ఒక గదిని ఇచ్చాడు. అందులో 1982వ సం.లో కాంబ్లి ఒక రేడియో రిపేరింగ్ దుకాణాన్ని ఆరంభించాడు. తాను ఎన్నో రోజుల నుండి కూడబెట్టి దాచిన వందరూపాయల్ని కాంబ్లీ అమ్మగారు ఆయనకిచ్చారు. అదే కాంబ్లి తొలి పెట్టుబడి. అప్పుడప్పుడే భారత మార్కెట్‌లో టెలిఫోన్ ప్రవేశిస్తోంది. ఈ నేపథ్యంలో కాంబ్లి టెలిఫోన్ రిపేర్లు ఆరంభించారు.

కాంబ్లి స్వగ్రామానికి చెందినవారు ఆయన దుకాణానికి రావడం ఆరంభించారు. తమ కరెంటు మోటార్లు పాడయ్యాయనీ, వాటిని బాగు చేయమనీ

కాంబ్లితో మొరపెట్టుకునే వారు. కాంబ్లి మెల్ల మెల్లగా మోటారు రిపేరింగ్ ప్రక్రియకు సిద్ధమయ్యారు. కొన్ని మోటార్లు రిపేరు చేశాడు. అప్పుడాయనకు అసలు మతలబు అర్థమైంది. మోటార్లకు రిపేర్లు ఎందుకు వస్తాయో తెలిసి వచ్చింది. చీటికీ మాటికీ రిపేర్లు రాకుండా ఉండాలంటే చక్కని రక్ష యంత్రాంగం ఉండాలనే కిటుకు కాంబ్లీ పసిగట్టాడు.

తాను రూపొందించిన కొత్త రక్ష యంత్రాన్ని 1997లో తొలుత ప్రయోగించాడు. ఈ రకమైన రక్ష యంత్రాన్ని తయారు చేసేందుకు ఏడాది అవసరమైంది. దీని ఖర్చు రూ. 2,500లు లేబర్ ఖర్చులు మరో రూ. 300 లు. సింగిల్ ఫేజింగ్ వల్ల ఎదురయ్యే మోటార్ వైఫల్యాల్ని నివారించేందుకు కాంబ్లి రూపొందించిన యంత్రం ఎంతగానో పనికి వచ్చింది. దీంతో మోటార్లు చెడిపోతున్నాయనే ఫిర్యాదులు తగ్గాయి. మొట్టమొదట దీన్ని తయారు చేస్తున్నపుడు ఇది పనిచేస్తుందా లేదా అని కొంత సంశయించాడు. మొత్తంమీద ఇది పనిచేస్తుంది. ఇది నాకెంతో ఆనందాన్ని కలుగజేస్తోంది అంటారు కాంబ్లి. తాను ఈ విజయాన్ని సాధించేందుకు రైతులే కారకులయ్యారని కృతజ్ఞతలు చెప్పారాయన.

స్థానిక రైతాంగం అంతా "మోటార్ డాక్టర్" అనే నిక్‌నేమ్‌తో కాంబ్లిని పిలుస్తారు. విద్యుత్ వినియోగంలోని హెచ్చుతగ్గుల్ని గుర్తించడం, వాటిని సమతులంగా నిల్పడంలో కాంబ్లి రూపొందించిన రక్ష యంత్రం ఎంతో తోడ్పడింది. విద్యుత్ పరిశోధన అభివృద్ధి విభాగానికి చెందినవారు కూడా ఈ యంత్రాన్ని నిశితంగా పరిశీలించారు. వస్తు తయారీదారులు దీన్ని పెద్దయెత్తున నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికీ మధ్యప్రదేశ్, హర్యానా రాష్ట్రాల నుండి ఈమేరకు "గ్యాన్" సంస్థకు ప్రతిపాదనలు వచ్చాయి.

కాంబ్లి గ్రామస్తులు అతడి ప్రతిభకు గర్విస్తున్నారు. తనకున్న పరిమితుల్ని సవాళ్ళుగా స్వీకరించే స్వభావం కాంబ్లిలో ఉంది. అతడెప్పుడూ కొత్త అన్వేషణలకు ఇష్టపడతాడు. అతడి ప్రతిభా సంపత్తులు ఎందరికో స్ఫూర్తిదాయకం అని ఆయన మిత్రుడు గైక్వాడ్ ప్రశంసించాడు.

గెయిన్ - ఎన్.ఐ.ఎఫ్.లకు చెందిన బృందం 2003 సెప్టెంబర్‌లో కాంబ్లి తయారు చేసిన సాదనాన్ని చూసేందుకు సోలాపూర్ వెళ్ళారు. ఈ యంత్రాన్ని పనిచేయించడంలో కాంబ్లి కొంతమంది మహిళలకు శిక్షణ ఇచ్చాడు. నలభై మంది మహిళలు మూడు నెలల పాటు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వీరంతా 20-50 సంవత్సరాల మధ్య వయస్సున్నవారు. ఇది ఎలక్ట్రికల్ విషయ పరిజ్ఞానం నిపుణులైన ఇంజనీర్లకు సైతం విస్మయాన్ని కలిగిస్తుంది. పలువురు మహిళలు అక్షరాస్యులు కాదు. 20 శాతం మంది ప్రాథమిక విద్యను పూర్తి చేస్తే, మరో 10 శాతం మంది మహిళలు 12వ తరగతి వరకు చదువుకున్నారు. ఇద్దరు మాత్రమే బి.ఏ. దాకా విద్యాభ్యాసం చేశారు. వీళ్ల,దరికి కాంబ్లి సునిశిత శిక్షణ ఇచ్చారు.

ఎన్.ఐ.ఎఫ్. నిర్వహించిన రెండు జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థాయి బహుమతిని గెల్చుకున్నారు కాంబ్లి. 2003 ఫిబ్రవరిలో రాష్ట్రపతి ద్వారా తన పురస్కారాన్ని స్వీకరించారాయన. "ఈ పురస్కారం లభించడం నా జీవితంలో మరువలేని మలుపు. అది నా ప్రాపంచిక దృక్పథాన్ని మార్చివేసింది" అని కాంబ్లి వ్యాఖ్యానించారు. అనంతరం ఆయనకు అనేక సన్మానాలు జరిగాయి.

కాంబ్లికి భవిష్యత్‌పై ఎన్నో ఆశలున్నాయి. తాను రూపొందించిన సాధనాన్ని మరింత మెరుగైన రీతిలో తీర్చి దిద్దాలని అయన కోరుకుంటున్నారు. రిమోట్ కంట్రోల్‌ను కూడా అమర్చగలిగే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. కాంబ్లి రూపొందించిన మోటార్ రక్ష యంత్రం వాణిజ్య స్థాయిలో ప్రచారిన్న పొందేందుకు ఎన్.ఐ.ఎఫ్. ఇతోధికంగా సహకరిస్తోంది. ●

## మిరప చెట్లకి తేనీటి విందు



ఆశ్చర్య పోతున్నారా? నిజమే, మిరప చెట్లకు 'టీ' ఆకులు ఎంతో లాభదాయకం. టీ తయారు చేయని ఇల్లు భారతావనిలో బహు అరుదు. టీ వడపోసిన తరువాత పిప్పిని పారవేస్తాం. కాని, ఒరిస్సాలోని కొందరు రైతులు ఆ పిప్పిని మిరప చెట్లకు వాడితే మంచి నాణ్యమైన దిగుబడిని ఇచ్చాయి. ఒరిస్సాలోని అంతర్యామి ప్రధాన్ అనే ఆయన తన మిరప చేను టీ తాగిన తరువాత నవనవ లాడుతున్నదని చెప్పాడు.


# అలవిగాని కలుపు మొక్కల నుండి అందమైన తడికెలు

సుమారు 15, 20 సంవత్సరా క్రితం సాగునీటి కాలువలలో మట్టి కొట్టుకు పోకుండా ఉండటానికి గుంటూరు జిల్లాలో ప్రవేశ పెట్టిన తూటాకు కాడలు ఇంతింతగా పెరిగి అలవి మీరి కాలువల్లో నీటిని కూడా పారనివ్వకుండా భయంకర మైన కలుపు స్థాయికి చేరింది.

ఈ తూటాకునే 'ఊటాకు', 'టూటాకు' అని కూడా అంటారు. రాయలసీమ జిల్లాల్లో 'రబ్బరు చెట్లు' అని కూడా సంబోధిస్తుంటారు. ఇది చాలా మొండి మొక్క. చిన్న కాడను ఎలాంటి నేలలో కూర్చినా, చిగుర్లొచ్చి పెరుగుతుంది. తమలపాకుల్లా వెడల్పాటి లేత ఆకుపచ్చ రంగు ఆకులు కలిగి, ఉదయం పూట వికసించే ఊదారంగు పెద్ద పూవులతో ఆకర్షణీయంగా కనపడే ఈ మొక్కలు నీటి కాలువలు, మురుగు కాలువల దగ్గర ఎక్కువగా పెరుగుతాయి. తూటాకు కాడలు 7, 8 అడుగుల పొడవు వరకు పెరుగుతాయి.

పేదవారు తమ ఇళ్ళు, పశువుల పాకలు, స్నానాల గదుల వంటి వాటి నిర్మాణానికి పక్కా నిర్మాణం చేసే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, వృత్తిరీత్యా తట్టలు, తడికెలు అల్లుకునే ఎరుకల కులస్తులకి గొట్టాల వంటి తూటాకు కాడలను పూరిళ్ళ తడికెలకు ఇంటిముందు కంచెకు ముడిసరుకుగా వాడుకోవచ్చన్న ఆలోచన తట్టింది. ఒక మనిషి నాలుగు రోజుల పాటు సేకరించిన కాడలతో 100 చదరపు అడుగుల తడికెను చేయవచ్చు. వెదురువలె కాక, ఈ తూటాకు పూర్తిగా ఖర్చులేనిది. తడికెకు ఇచ్చే డబ్బు పూర్తిగా కళాకారుడి శ్రమకు ఇచ్చేదే. కళాకారుడి నైపుణ్యాన్ని బట్టి దృఢమైన తడికలలో కూడా అందమైన డిజైన్‌లు మలుస్తారు. తడికె దృఢంగా ఉండటానికై భూమికి సమాంతరంగా వేసే కట్లలో కళాకారుడి సృజనాత్మకత కొట్టొచ్చినట్టుకదనబడుతుంది.

తూటాకు కాడలనుండి వేరుచేసిన తడికెలతో కట్టిన పూరిళ్ళు, పశువుల పాకలు స్నానాల గదులు గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాల్లోని పల్లెల్లో చాలా సాధారణంగా కనిపిస్తుంటాయి. ఒక్కొక్కసారి తడికెగా మలచిన తరువాత కూడా భూమికి నిలువుగా వుండే కాడలు బతికి చిగురించటం మొదలు పెడతాయి. మారుతున్న అవసరాలకు అనుగుణంగా తన పరిసరాలలోని వనరులను కొంగ్రొత్త రీతులలో మలచుకోవటానికి మానవుడు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాడనేది ఈ తూటాకు కాడల తడికెల ద్వారా నిరూపితం అవుతుంది. ●




**Do you want to support the cause of grassroots innovators?**

*Do you see potential in any of these innovations? Are you interested in popularizing these technologies on a commercial or non-commercial basis? If you are, then contact us*


***info@sristi.org***
***info@nifindia.org***

# మీకు తెలుసా?



## ఇక ధాన్యాల దరిచేరదు పురుగు


సంక్రాంతి పండక్కి ఊరికెళ్తె రోడ్డునిండా ధాన్యం బస్తాల బళ్ళే. రైతులంతా ఉత్సాహంగా వాటిని నిల్వ చేయడానికి సన్నద్ధమౌతున్న తరుణంలో చిన్న చిట్కా. ఈ నిల ధాన్యాలకి పురుగు పట్టకుండా ఉంచేందుకు పొగాకు ఆకులను చిన్న చిన్న ముక్కలుగా చేసి ఒక రోజంతా (24 గంటలు) నీళ్ళలో నానబెట్టాలి. మర్నాడు ఆ నీటిలో గోనెసంచులను ముంచి తరువాత ఆ సంచులలో ధాన్యం నిలవ ఉంచితే ఇక ధాన్యం పురుగు పట్టదు. ఐతే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే పొగాకు క్రిమి నివారిణిగా అనేక దేశాలలో ఉపయోగించబడుతున్నది. వర్ధమాన దేశాలైన పరాగ్వే, ఇరాన్, చైనా వంటి దేశాలలో ఈ పద్ధతి ఇప్పటికే అవలంభిస్తున్నారు.



## ఆవు పేడతో పసుపు దిగుబడి

అది ధజంబ గ్రామం, సూరత్ జిల్లా, గుజరాత్ రాష్ట్రంలో ఉంది. ఫతే హౌసింగ్ చౌదరి, ఇతర గ్రామస్తులు పసుపు దిగుబడిని మరింతగా పెంచటానికి ఆవు పేడను ఎంచుకున్నారు. తాము పాటించే మెళకువ వలన 250 సెంట్ల భూమిలో గతంలో 900-1000 కిలోల పసుపు దిగుబడి 1,060 నుండి 1,080 కిలోలకు పెరిగింది. దిగుబడి పెరుగుదల తో పాటు పసుపు నాణ్యత కూడా బాగా పెరిగింది.

**పద్ధతి :** ఫతేహౌసింగ్ చౌదరి తన పొలంలో పసుపు మొక్క చుట్టూ పాదులు చేసి, లేదా చేసివున్న సాలులో తాజా ఆవుపేడను వేయడం వలన మట్టిలో జీవన ప్రక్రియ పెరగటం జరుగుతుంది. మట్టిలోని వానపాములు మరింతగా పెరగటం వలన వాటి మలం పసుపు మొక్కకు బలంగా ఉపయోగపడుతుంది. దీనివల్ల దిగుబడి పెరిగింది. దుక్కిలో పెంటపోగు తోలడం ఆంధ్రదేశంలో రైతులు పాటించే పద్ధతే. మరి మధ్యలో కూడా ఆ ఆవుపేడను ఉపయోగించటం వలన అధిక దిగుబడు లను సాధించవచ్చున్నది మన గుజరాత్ సోదరుల కబురు.



## గోమూత్రంతో వంటగ్యాస్


గోబర్ గ్యాస్ మనకు సుపరిచి తమే. అయితే, జార్జి డేవిడ్ రాజు పేడతోనే కాదు గోమూత్రంతో కూడా వంటగ్యాస్ తయారు చేయవచ్చు అని నిరూపించారు. జార్జి తన గోశాల ప్రక్కన పదకొండు అడుగుల గుంట త్రవ్వి దానిని వాసన రాకుండా నాపరాయితో మూసివేసారు. తొమ్మిది అడుగుల వరకు మూత్రం మాత్రమే ఉండేట్లు చూసి మిగతాది చిన్న రంధ్రం ద్వారా మొక్కలకు వెళ్ళే ఏర్పాటు చేశాడు. అయితే మూత్రం ద్వారా తయారయిన గ్యాస్ ఒక పైపు ద్వారా వంట గదికి సరఫరా చేయబడుతున్నది.



## చెవి పోటు ఇక దూరం

చెవిపోటు బాధిస్తుంది? ఇకనుండి ఆ బాధనుండి మనకు విముక్తి కలిగిస్తుందీ చిట్కావైద్యం.


రాజమ్మ - మెదక్ జిల్లా పోచారం గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో పనిచేస్తుంది. పిల్లలు చెవిపోటుతో బాధపడుతుంటే, రాజమ్మ తన పసరు



వైద్యంతో నాలుగు రోజులలో తగ్గించేది. 'తలాయిటి' అనే ఆకురసం (రెండు చుక్కలు) మూడు లేదా నాలుగు రోజులు వేసినట్లయితే చెవిపోటు, చెవిలో వచ్చే హోరుమనే శబ్దం తగ్గిపోతుంది. ఈ చిట్కా వైద్యం రాజమ్మ స్వయంగా కనుగొని గత కొన్ని సంవత్సరాలుగా వాడుతుంది.

### తగ్గిన పాల ఉత్పత్తి పెంచడం ఎలా?

మధురై జిల్లా నివాసి అయిన కృష్ణన్ గారికి పెద్ద సమస్య వచ్చిపడింది. రోజుకు ఎనిమిది లీటర్ల పాలు ఇచ్చే తన జర్సీ ఆవు జ్వరం తగిలిన దగ్గర నుంచి మేత తినడం మానేసి కేవలం ఒకటిన్నర లీటర్ల పాలు మాత్రం ఇవ్వసాగింది. దీంతో కలవర పడ్డ కృష్ణన్ దగ్గరలోని హనీబీ ప్రతినిధి అయిన వివేకానందన్ గారిని సలహా అడిగారు. ఒక అద్భుతమైన మందును గురించి చెప్పారు. అది అకాలిఫా పృక్టికోసా, చిటికెడు ఉప్పు, ఎండు అల్లం (10 గ్రా.) మరియు కొంచెం కలబంద గుజ్జుతో బాగా చూర్ణం చేసి రోజుకు రెండు ఉండలు ఆవుచేత తినిపించమన్నాడు. అంతే ఆవు గడ్డి మేయటం మొదలు పెట్టి రెండు రోజుల్లోనే నాలుగు లీటర్ల పాలు ఇవ్వసాగింది. వారం రోజుల సమయంలోనే ఎనిమిది లీటర్లకు పాడి పెరిగింది. ఇదే మందు మరొక ఆవుమీద ఉపయోగిస్తే కేవలం రెండు రోజుల వ్యవధిలోనే మందు ప్రభావం కనపడటం విశేషం.



## మోకాళ్ళ నొప్పి బారినుండి తప్పించుకోండి.

మనిషి నలభయ్యో దశకంలో వార్ధక్య సూచనలు కనిపించడం సహజం. మోకాళ్ళ నొప్పులు ఇందులో ప్రథమం. ఇదివరకటిలా తిరగలేక పోతున్నామనే భావన చాలామందిని బాధిస్తూ వుంటుంది. వయస్సు పైబడుతున్న కొద్దీ ఎముకలలో పటుత్వం తగ్గటం, కండరాలు గట్టి పడటం, మోకాలులో యూరిక్ యాసిడ్ చేరడం వలన మోకాళ్ళ నొప్పి ఎక్కువగా వుంటుంది. ప్రపంచమంతా ఈ బాధ సాధారణమైతే ఒరిస్సాలోని గ్రామస్తులు స్థానికంగా దొరికే 'సుజన' (మెరింగా ఒలైఫిరా)తో చేసిన మందుతో హాయిగా ఉండగలుగుతున్నారు. సుజన యొక్క లేత కొమ్మలను చిన్న చిన్న ముక్కలుగా కోసి, ఆకులు తీసివేయాలి. వీటిని 500 మి.లీ. నీటిలో వేసి సగం అయ్యే వరకు నీటిని మరిగించి, ఆరబెట్టి రోజుకు ఒక గ్లాసు చొప్పున పది రోజులు తీసుకుంటే ఇక మోకాళ్ళ నొప్పి మాటే మరచిపోగలరు.





### అమ్మమాట

ఋతుమతులయిన స్త్రీలు వరుసగా 3, 4 రోజుల పాటు రోజుకు 1, 2 లింగదొండ కాయలను అదయమే తినవలెను. మసాలాలు, నూనె పదార్థములు, పులుపు తగ్గించి వాడవలెను. ఈ విధంగా 4 నుండి 6 నెలల వరకు చేయవలెను. ఇలా చేయడం వలన స్త్రీల గర్భ దోషములు (వంధ్యత్వము) తొలగిపోయి వారు గర్భము ధరింతురు.

– శ్రీమతి రాజేందర్ కౌర్.
టీచర్, రాంనగర్, సంగారెడ్డి.
(వీరి తల్లిగారి ద్వారా ఈ సాంప్రదాయ జ్ఞానాన్ని పొందారు)

## రచయితలకు ఆహ్వానం

గ్రామీణ ప్రాంతాల్లో వెలుగు లోకి రాని ఎన్నో కొత్త కొత్త విషయాలను కనుగొన్న వారు ఉంటారు. మీకు తెలిసిన ఏదైనా కొత్త పరికరం కనిపెట్టినచో వాటి గురించి మాకు రాస్తే ఆ వస్తువు తయారు చేసిన వ్యక్తికి, తెలియజేసినందుకు మీకు గుర్తింపు లభించేలా 'పల్లెసృజన' పత్రికలో ప్రచురిస్తాం. మీరు పంపే వ్యాసంతో పాటు కనుగొనబడిన వస్తువు ఫొటో, తయారు చేసిన వ్యక్తి ఫొటో కూడా పంపితే ప్రచురిస్తాం. తద్వారా ఆ వస్తువు వెలుగులోకి రావడమే కాక, మీకు కూడా తగిన గుర్తింపు లభిస్తుంది.

– ఎడిటర్.

# నల్లమల నుండి అహ్మదాబాద్ దిశగా ఒక ఇన్నోవేటర్

హైవేలపై జరిగే రోడ్డు ప్రమాదాలకు మితిమీరిన వేగం మరియు నిరక్షరాస్యతలు ప్రధాన కారణాలు. నిరక్షరాస్యత వలన ప్రజలలో అజ్ఞానము పేరుకుంటుంది. అజ్ఞానము వలన అనర్థాలు పెరుగుతాయి. ఎవరైనా తప్పు చేస్తున్నప్పుడు పదే పదే హెచ్చరించిన ట్లయితే ఆ తప్పు చేయరు. హెచ్చరించినా కూడా సరిదిద్దుకోనట్లయితే చర్య తప్పదు. అందుకే ఈ పరికరాన్ని 'స్పీడ్ వార్నింగ్ అండ్ లిమిటింగ్ డివైజ్' గా తయారు చేయడం జరిగింది. తక్కువ ఖరీదు, సులభంగా అమర్చుకొను సౌలభ్యం మరియు ఆప్త మిత్రునిగా వ్యవహరించుట ఈ పరికరం యొక్క ప్రత్యేకతలు.

కర్నూలుజిల్లా, శ్రీశైలం ప్రాజెక్టు నివాసి అయిన బంగార్రాజు టి.వి. సర్వీసింగ్ షాపు నడుపుతున్నారు. చిన్నతనం నుండి వివిధ రకాలైన వాహనాల పనితీరుపై అధ్యయనం చేయడం మరియు ప్రయోగాలు జరపడం ఆయన హాబీ. రోజు రోజుకీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తన విజ్ఞానంతో "స్పీడ్ వార్నింగ్ అండ్ లిమిటెడ్ డివైజ్" ను తయారు చేశారు.

**పరికరం యొక్క పని తీరు :**

మామూలుకన్నా తక్కువ వేగంతో వాహనం ప్రయాణిస్తున్నపుడు పసుపు రంగు మరియు నిర్ణీత వేగంతో ప్రయాణిస్తున్నపుడు ఆకుపచ్చ రంగు బల్బులు వెలుగుతాయి. గరిష్ట వేగాన్ని అధిగమించేటపుడు ఎరుపు రంగు బల్బు వెలిగి బీప్ సౌండ్ వస్తుంది. ఈ స్థితిలో డ్రైవరు యాక్సిలేటర్‌ను కొంతమేరకు తగ్గించుట ద్వారా నిర్ణీతమైన వేగాన్ని మెయింటెయిన్ చేస్తూ సుఖప్రదమైన ప్రయాణాన్ని కొనసాగించటమే కాక ఇంధనాన్ని కూడా ఆదా చేస్తూ పర్యావరణాన్ని కాపాడిన వారవుతారు.

అప్పటికి ఈ స్థితిలో కూడా



వాహన వేగాన్ని ఇంకా పెంచినట్లయితే యాక్సిలేటర్‌కు అనుసంధానించబడిన యాక్చువేటర్ అప్రమత్తమై యాక్సిలేటర్‌ను ఇరవై ఐదు శాతానికి తగ్గించుట ద్వారా వాహనం యొక్క వేగాన్ని అదుపు చేస్తుంది. వాహనం యొక్క వేగము నిర్ణయించబడిన మేరకు తగ్గిన పిమ్మట యాక్చువేటర్ పనిచేయడం ఆగిపోతుంది. మరల వాహనం గరిష్ట వేగమును అధిగమించినపుడు మాత్రమే ఈ యాక్చువేటర్ పనిచేస్తుంది.

ఈ పరికరం వాహనం యొక్క గేర్ బాక్స్ మరియు చక్రముల పరిభ్రమణములను సెన్సర్ల ద్వారా గుర్తించి, నియంత్రిస్తుంది. ఈ పరికరం అన్ని రకముల వాహనములకు ఎటువంటి మార్పులు చేయకుండానే అమర్చుకోవచ్చు. ఈ పరికరం వాహనం లోడులో ఎత్తయిన ప్రాంతాలకు ప్రయాణించునపుడు ఇంజన్ యొక్క శక్తిని ఆటంక పరచదు. మితిమీరిన వేగాన్ని మాత్రమే ఇది నియంత్రిస్తుంది.

నాలుగు సంవత్సరాల నిర్విరామ కృషి తరువాత హనీబీఏపి "పల్లెసృజన" వారి ద్వారా గుర్తించమడి 15 అక్టోబర్ 2006న ఆంధ్ర మహిళాసభ, హైదరాబాద్ నందు ఏర్పాటు చేసిన సదస్సునందు ప్రొఫెసర్ శ్రీ అనిల్ గుప్తా గారిచే అక్టోబర్ 25 నుండి 28 వరకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, అహ్మదాబాద్ వారు నిర్వహించు జాతీయ స్థాయి వర్క్‌షాప్‌నకు ఆహ్వానించబడుట జరిగింది. వారి సహకారంతో అప్రూవల్ మరియు పేటెంట్ పొందు దిశగా ప్రయాణం సాగుతున్నది.

అందరూ వెలుతురు కొరకు అన్వేషిస్తారు. కానీ, కొంతరు మాత్రమే కిటికీ కొరకు అన్వేషిస్తారు. హనీబీ కిటికీ వంటిది అయితే ఎన్.ఐ.ఎఫ్. వెలుతులు వంటిది, ప్రొఫెసర్ అల్ గుప్తా గారు క్రొవ్వొత్తి లాంటివారు. "పల్లెసృజన"ను చేర్చాలి ప్రతి పల్లెకు, పల్లె సృజనను తేవాలి ప్రపంచం ముంగిటకు.

**– యం. బంగారు రాజు,**
రాజా ఎలక్ట్రానిక్స్,
యన్.జి.ఓ.స్ కాంప్లెక్స్,
శ్రీశైలం డ్యాం, ఈస్ట్‌పోస్ట్,
కర్నూలు జిల్లా, ఆం.ప్ర. – 518 102.
సెల్ : 94411 93119,
98493 56252.

# స్పందన

**డా. కె.ఎల్. రావు గారికి,**

**నమస్కారములు, నాపేరు రవికుమార్. మాది గుంటూరు జిల్లా ఫిరంగిపురం. నాకు ఒక ఆలోచన వచ్చింది. కారు ఇంజన్‌లో వచ్చే వేడిని (150 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే తక్కువ వుంటే) విద్యుత్‌గా మార్చవచ్చు. తద్వారా మైలేజీ 100% పెరుగుతుంది. లేదా బొగ్గు, పెట్రోల్, డీజిల్ ఏదైనా వాడి కరెంటు తయారు చేసి కారు నడపవచ్చు. నేను డిజైను తయారు చేశాను (గీచాను) దానిని తయారు చేయగల స్థోమత నాకు లేదు.**

**– డి. రవికుమార్,** ఫోన్ : 08641 – 257409 పి.పి.

ప్రియమైన రవికుమార్ గారికి,

మీ ఆలోచన చాలా బాగున్నది. మీరు తయారు చేసిన డిజైన్ తాలూకు వివరాలను మరింత విపులంగా మాకు వ్రాసి పంపగలరు. మీరు గీచిన బొమ్మను కూడా జతపరచండి. మీ ప్రయత్నం సఫలం కావాలని మేము కోరుకుంటున్నాము. అందుకు మావంతు సహాయ, సహకారాలు తప్పక అందిస్తాము. – ఎడిటర్.

**ఎడిటర్ గారికి,**

**నా పేరు సొర్రా కళ్యాణి సుధాకర్. మాది కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, చినతాడి అనే గ్రామం. మా భర్త చేసేది చేపల పెంపకం. నేను కూడా మీ జాతీ సృజన కేంద్రం గ్రామాలలో నిర్వహించే పోటీలలో పాల్గొన దలచాను. దయచేసి పూర్తి వివరాలు తెలియజేయగలరు. – కళ్యాణి.**

కళ్యాణిగారూ,

మీరు తప్పకుండా ఈ పోటీలలో పాల్గొనవచ్చు. మీరు కనుగొన్న విషయాన్ని విపులంగా ఒక కాగితంపై వ్రాసి మాకు పంపగలరు. మీ ద్వారా మీ ప్రాంతంలో అందరికీ ఉపయోగ పడాలన్న ఆలోచన ఉంది. యన్.ఐ.ఎఫ్. ఉద్దేశ్యం కూడా గ్రామాలలో ఈ ఉద్యమాన్ని వ్యాప్తి చేయడమే. మీలాంటి వారు మీ ప్రాంతాలలో కనుగొన్న కొత్త కొత్త విషయాలను మాకు తెలియజేస్తూ మీ సహాయ సహకారాలతో ఎల్లవేలలా తోడ్పడగలరని ఆశిస్తున్నాము. – ఎడిటర్.

**పల్లె తెలివికి జై....**

**చదివి చాలా సంతోషించాము. మంచి ఆలోచన, మంచి ప్రయత్నం. గొప్ప ఆశయం. అందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు, కృతజ్ఞతలు, అభినందనలు, శుభాకాంక్షలు. మీ పనుల గురించి, మీ కార్యక్రమాల గురించి తెలియజేయండి. పత్రికలు, పుస్తకాలు వుంటే పంపండి. మరోసారి మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.... –వేనేపల్లి పాండురంగారావు, సర్పంచ్,**

ఆలగడప, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా.

పాండురంగారవుగారూ,

మీ అభినందనలకు ధన్యవాదములు, మీలాంటి వారి సహకారం ఎల్లవేళలా హనీబీ ఆశిస్తోంది. ఈ సంస్థ కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాలు, ప్రచురణ సామాగ్రి త్వరలోనే పంపే ఏర్పాటు చేయగలం. – ఎడిటర్.

## పల్లెసృజన

**పత్రికపై మీ సలహాలు, సద్విమర్శలు ఎల్లవేళలా ఆహ్వానమే**

– ఎడిటర్.

'హనీబీఏపి' అంతరాత్మ

# పల్లె సృజన

'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' సంస్థ లక్ష్యాలను సాధించటానికి 'హనీబీ' (తేనెటీగ) అనే పేరుతో ఒక యంత్రాంగం రూపొందించబడింది. తేనీటీగ అత్యుత్తమ నిస్వార్థ ప్రాణి. పూలల్లో వున్న మకరందాన్ని ఆస్వాదించి, తన శ్రమతో దాన్ని తేనెగా తయారు చేసి మానవాళికి అందజేస్తుంది. మూవుకు నష్టం వాటిల్లకుండా, ప్రజానీకానికి లాభమయ్యేటట్లుగా చాకచక్యంతో కార్యాన్ని నిర్వర్తిస్తుంది. ఈ తేనెటీగ జీవన సరళియే ఉద్దేశ్యంగా 'హనీబీ' స్వచ్ఛంద సంస్థ మరుగున పడివున్న గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయకంగా వాడే పద్ధతులు, సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి కృషి చేస్తున్నది. ప్రజలనుండి మనం ఏదైనా జ్ఞానాన్ని సేకరించినపుడు, వారు గరీబులుగా మారకూడదు. వారి అంతరాంతరాల్లోని ఆలోచనల్ని మనతో పాలు పంచుకొన్నప్పుడు వారికి అంతో ఇంతో లాభం జరగడం సబబు. అందుకే మనం వారి సరికొత్త ఆలోచనలను వారి స్థానిక భాషలోనే చర్చించాలి. వారికి తగిన సమాచార సామగ్రిని అందించాలి. సరికొత్త ఆలోచనలన్ని మనముందు వెల్లడిస్తున్న వ్యక్తికి ఆ ఆలోచనలతో మనమేమి చేస్తామో తెలియాలి. వారి పరిజ్ఞానాన్ని విస్తారం చేయడం ద్వారా ఎంతోకొంత ఆదాయాన్ని వీరికి సమకూర్చాలి. ఇది వీలైనంత పారదర్శకంగా ఉండాలి.

ప్రజల మధ్య అభ్యాసానికి 'పల్లెసృజన' ఒక ప్రయోగం వంటిది. మనం ఇంగ్లీషులో రాస్తాము. అది ప్రపంచమంతటికి వ్యాపిస్తుంది. కానీ, స్థానికులను పరాయి వారిని చేస్తుంది. మనం ఎక్కడి నుండి నేర్చుకున్నామో అక్కడికి చేరుకోలేము. ఒకవైపు మనం ఎదుగుతూ ఉంటాం. కెరీర్‌లో ఒక్కొక్క శిఖరాన్ని అధిరోహిస్తాము. వృత్తి సంబంధమైన పురస్కారాల్ని అందుకుంటాము. ఇదే సమయంలో మన ఆలోచనలలో భాగస్వామి అయినా స్థానికుడు బాధలు పడతాడు. మౌనంగా వేదనకు లోనవుతాడు. విజ్ఞాన సేకరణ, దాన్ని పత్రరూపంలో సిద్ధం చేయడం (డాక్యుమెంటేషన్), ఆ విజ్ఞానాన్ని నలుదిశలా వ్యాపింపజేయడం, వాటికి సిద్ధాంతాల్ని, రూపాన్ని కల్పించడం, సంస్థలకు పరిచయం చేయడం, నైతిక సూత్రాల పాటింపు, హనీబీ ఆలోచనల్లో ప్రధానమైనవి. ఈ విజ్ఞానాన్ని విస్తారంగా ప్రచారం చేయడానికి 'పల్లెసృజన' తెలుగునాట కృషి చేస్తున్నది. హనీబీ యంత్రాంగానికి చేయూత నందించాలి. అనుకున్నట్టయితే మీరూ మా పత్రిక వార్షిక చందా లేదా జీవత కాలపు చందాలతో ముందుకు రండి. మీ సృజనలను, ఆలోచనలను మాకు ప్రచురణకై పంపండి.

## చందా వివరాలు

| | రూ. |
|---|---|
| **సంవత్సర చందా** | |
| వ్యక్తిగతంగా | 100/- |
| సంస్థ లేదా లైబ్రరీకి | 1,000/- |
| **జీవిత చందా (15 సంవత్సరాలు)** | |
| వ్యక్తిగతంగా | 1,000/- |
| సంస్థ లేదా లైబ్రరీకి | 10,000/- |

**మీ చందాలను డి.డి. / మనీఆర్డర్ / చెక్కుల రూపంలో పంపవలసిన చిరునామా**

శ్రీమతి అరుణ గణేశం,
అసోసియేట్ ఎడిటర్, పల్లె సృజన
102, వాయుపురి, సైనికపురి పోస్టు,
సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27118555
e-mail : honeybeeap@gmail.com

# గ్రామాల్లోని సాంకేతిక ఆవిష్కరణలను సాంప్రదాయ పరిజ్ఞానాన్ని శోధించే 5వ జాతీయ ద్వైవార్షిక పోటీలు

**ఈ పోటీలు ఎందుకు? :** మన సమాజంలో దాగివున్న సృజనా శక్తిని వెలుగులోకి తెచ్చి, తద్వారా గ్రామీణ ప్రజల జీవన స్థాయిని పెంచాలన్న తపనే ఈ పోటీకి మూలం.

**ఎవరు పాల్గొనవచ్చు?:** ★ వృత్తిపరంగా, ప్రభుత్వ, ప్రయివేటు రంగాల అనుభవం లేకుండా, తమ తమ వ్యక్తిగత స్థాయిలో వినూత్న ఆవిష్కరణలు సాధించిన వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు, సమాజాలు. – మహిళలు, మహిళా సమూహాలు పాల్గొనవచ్చు. – విద్యార్థులు, యువకులు వినూత్న విషయాల్ని ఆవిష్కరించినవి పంపవచ్చు. – గ్రామాల్లోని రైతులు, వృద్ధులు, అనుభవజ్ఞులు, పంటలకు, పశువులకు, ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగ సాఫల్యం అయిన ఆలోచనలను, ప్రక్రియలు పంపవచ్చును.

ఎలాంటివి పంపవచ్చు? ★ ఆవిష్కరణలు ఉత్పత్తులను పెంచే విషయంలోను, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేవిగానూ, వ్యవసాయ పరంగా రైతులు లాభదాయకంగా ఉండే పద్ధతులూ,ఆలోచనలు ఆవిష్కరణలు ఈ పోటీకి పంపవచ్చు – ప్రకృతిలో లభించే చెట్టు ఆకులు, బెరడు, మొక్కల ద్వారా మనుష్యులకు, పశు సంతతికి, పంటలకు లాభాన్నిచ్చే ఆలోచనలు, ప్రయోగాలు పంపవచ్చు.

**ఎలాంటివి పంపవచ్చు? :** ★ వ్యక్తులు లేదా బృందాలు ఎన్ని ఎంట్రీలైనా పంపించవచ్చు. తెల్ల కాగితంమీద ఈ క్రింది వివరాలను నమోదు చేయడం అవసరం. 1. నూతన ఆవిష్కరణ విశిష్ఠత సంప్రదాయ విజ్ఞానం గురించిన వివరాలు, 2. నూతన ఆవిష్కరణకు దారితీసిన నేపథ్యం. 3. నూతన ఆవిష్కరణల్ని ఆవిష్కరించిన వ్యక్తుల నేపథ్యం. వారి విద్యార్హతలను గురించిన పూర్తి వివరాలు, వీటితోపాటు ఒక ఫోటో గ్రాఫ్, వీలైతే అదనపు సమాచారంలో కూడిన వీడియోలు.

మొక్కలకు సంబంధించిన వారాలతో కూడిన ఎంట్రీలను కూడా పంపించవచ్చు. అయితే ఈ మొక్కల ఎండు భాగాల్ని ఎండు భాగాలను నమూనాలుగా పంపిచవలసి ఉంటుంది.

| బహుమతుల కేటగిరి | బహుమతి (రూపాయలు) ప్రథమ | ద్వితీయ | తృతీయ |
|---|---|---|---|
| ★ తమ వృత్తులు నిర్వహించడానికి వినూత్న పద్ధతులను కనుగొన్నవారు వారి వృత్తులకు సంబంధించిన పరికరాలు, పనిముట్లు, యంత్రాలు వృత్తి సులభతరం చేసే ప్రయోగాలు కనుగొన్నవారు | ఒక లక్ష | 50 వేలు | 25 వేలు |
| ★ విద్యార్థులు | 15 వేలు | 10 వేలు | 5 వేలు |
| ★ పరిశోధనలను వెతికి వెలుగులోకి తేవడానికి అసాధారణ కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు | 25 వేలు | 10 వేలు | – |
| ★ ఔషధ మొక్కల గొప్పతనాన్ని తెలియజేసినవారు | 50 వేలు | 25 వేలు | 15 వేలు |

★ అర్హులైన ఎంట్రీలకు ప్రశంసా పత్రాలు ఇవ్వబడును. ★ అసాధారణ ఆవిష్కరణలను 'హనీబీ' మరియు అన్ని ప్రాంతీయ పత్రికల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తారు. ఎన్.ఐ.ఎఫ్. వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.


**పాల్గొనుటకు ఆఖరు తేది :** రెండు సంవత్సరాలకోసారి నిర్వహింపబడు ఈ పోటీలో పాల్గొనుటకు చివరితేది 31 డిసెంబర్ 2006. ఇప్పటివరకు ఇలాంటివి 4 పోటీలు నిర్వహింపబడినవి. ఇది 5వ పోటీ.

ఎంట్రీలు పంపువారు తమ పూర్తి చిరునామా వివరంగా వ్రాయాలి. అందువల్ల భవిష్యత్తులో ఉత్తర ప్రత్యుత్తరాలకు వీలవుతుంది. "నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్" (NIF) వెబ్‌సైట్ www.nifindia.orgలో మిగతా వివరాలను పొందవచ్చును.

**ఎంట్రీలను పంపవలసిన చిరునామా :**
National Co-ordinator,
(Scouting and Documentation)
National Innovation Founation,
Satellite Complex, Bunglow No. 1,
Premchand Road, Jodhpur Tekra,
Ahmedabad - Gujarat - 380 015.

**వివరాలకు సంప్రదించండి :**
A.P. State Co-ordinator,
(Scouting and Documentation)
HONEYBEEAP, 102, Vayupuri,
Sainikpuri Post, Hyderabad - 500 094.
Ph.: 040-27118555, Mobile : 98660 01678.
E-mail : honeybeeap@gmail.com

# తెలుగు ఇన్నోవేటర్లు


Maharashtra
Orissa
Chhattisgarh
Adilabad
విక్రమ్ రాథోడ్
నరసింహాచారి
వెంకట రమణా రెడ్డి
Nizamabad
పి. శ్రీనివాస్
భూమేష్ చారి
Karimnagar
అన్నారావు
Srikakulam
Vizianagaram
Vishaknapatnam
కొర్రా కృష్ణారావు
యన్.వి. సత్యనారాయణ
కిషన్ పవార్
Sangareddi
Warangal
లింగ బ్రహ్మం
కొటం రాజమల్లు
Rangareddi
HYDERABAD
Khammamam
సి. వెంకట్ రెడ్డి
విజ్ఞాన్
పాయం సీతారామన్
పరమహంస
హిమాంశురాయ్
Nalgonda
నెదురుమేడి కృష్ణ
Kakinada Yanam
Eluru
Mahbubnagar
రవికుమార్
Guntur
Machilipatnam
ఉప్పులూరి క్రిష్ణ
Kurnool
Ongole
బంగార్రాజు
పటాన్ సైదా
సుబాన్
Anantapur
Cuddapah
Nellore
Puttaparthi
చలం
Tirumala
చంద్రశేఖర్
Tirupati
Chittor
Karnataka
Tamil Nadu



# గ్రామాల్లోని సాంకేతిక ఆవిష్కరణలను సాంప్రదాయ పరిజ్ఞానాన్ని శోధించే 6వ జాతీయ ద్వైవార్షిక పోటీలు

**ఈ పోటీలు ఎందుకు? :** మన సమాజంలో దాగివున్న సృజనా శక్తిని వెలుగులోకి తెచ్చి, తద్వారా గ్రామీణ ప్రజల జీవన స్థాయిని పెంచాలన్న తపనే ఈ పోటీకి మూలం.

**ఎవరు పాల్గొనవచ్చు?:** ★ వృత్తిపరంగా, ప్రభుత్వ, ప్రయివేటు రంగాల అనుభవం లేకుండా, తమ తమ వ్యక్తిగత స్థాయిలో వినూత్న ఆవిష్కరణలు సాధించిన వ్యక్తులు, వ్యక్తుల సమూహాలు, సమాజాలు. - మహిళలు, మహిళా సమూహాలు పాల్గొనవచ్చు. - విద్యార్థులు, యువకులు వినూత్న విషయాల్ని ఆవిష్కరించినవి పంపవచ్చు. - గ్రామాల్లోని రైతులు, వృద్ధులు, అనుభవజ్ఞులు, పంటలకు, పశువులకు, ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగ సాఫల్యం అయిన ఆలోచనలను, ప్రక్రియలు పంపవచ్చును.

ఎలాంటివి పంపవచ్చు? ★ ఆవిష్కరణలు ఉత్పత్తులను పెంచే విషయంలోను, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేవిగానూ, వ్యవసాయ పరంగా రైతులు లాభదాయకంగా ఉండే పద్ధతులూ,ఆలోచనలు ఆవిష్కరణలు ఈ పోటీకి పంపవచ్చు - ప్రకృతిలో లభించే చెట్ల ఆకులు, బెరడు, మొక్కల ద్వారా మనుష్యులకు, పశు సంతతికి, పంటలకు లాభాన్నిచ్చే ఆలోచనలు, ప్రయోగాలు పంపవచ్చు.

**ఎలాంటివి పంపవచ్చు? :** ★ వ్యక్తులు లేదా బృందాలు ఎన్ని ఎంట్రీలైనా పంపించవచ్చు. తెల్ల కాగితంమీద ఈ క్రింది వివరాలను నమోదు చేయడం అవసరం. 1. నూతన ఆవిష్కరణ విశిష్ఠత సంప్రదాయ విజ్ఞానం గురించిన వివరాలు, 2. నూతన ఆవిష్కరణకు దారితీసిన నేపథ్యం. 3. నూతన ఆవిష్కరణల్ని ఆవిష్కరించిన వ్యక్తుల నేపథ్యం. వారి విద్యార్హతలను గురించిన పూర్తి వివరాలు, వీటితోపాటు ఒక ఫోటో గ్రాఫ్, వీలైతే అదనపు సమాచారంలో కూడిన వీడియోలు.

మొక్కలకు సంబంధించిన వారాలతో కూడిన ఎంట్రీలను కూడా పంపించవచ్చు. అయితే ఈ మొక్కల ఎందు భాగాల్ని ఎందు భాగాలను నమూనాలుగా పంపిచవలసి ఉంటుంది.

| **బహుమతుల కేటగిరి** | **బహుమతి (రూపాయలు)** | | |
|---|---|---|---|
| | ప్రథమ | ద్వితీయ | తృతీయ |
| ★ తమ వృత్తులు నిర్వహించడానికి వినూత్న పద్ధతులను కనుగొన్నవారు వారి వృత్తులకు సంబంధించిన పరికరాలు, పనిముట్లు, యంత్రాలు వృత్తి సులభతరం చేసే ప్రయోగాలు కనుగొన్నవారు | ఒక లక్ష | 50 వేలు | 25 వేలు |
| ★ విద్యార్థులు | 15 వేలు | 10 వేలు | 5 వేలు |
| ★ పరిశోధనలను వెతికి వెలుగులోకి తేవడానికి అసాధారణ కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు | 25 వేలు | 10 వేలు | - |
| ★ ఔషధ మొక్కల గొప్పతనాన్ని తెలియజేసినవారు | 50 వేలు | 25 వేలు | 15 వేలు |

★ అర్హులైన ఎంట్రీలకు ప్రశంసా పత్రాలు ఇవ్వబడును. ★ అసాధారణ ఆవిష్కరణలను 'హనీబీ' మరియు అన్ని ప్రాంతీయ పత్రికల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తారు. ఎన్.ఐ.ఎఫ్. వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.

**పాల్గొనుటకు ఆఖరు తేది :** రెండు సంవత్సరాలకోసారి నిర్వహింపబడు ఈ పోటీలో పాల్గొనుటకు చివరితేది 31 డిసెంబర్ 2008. ఇప్పటివరకు ఇలాంటివి 5 పోటీలు నిర్వహింపబడినవి. ఇది ఆరవ పోటీ.

ఎంట్రీలు పంపువారు తమ పూర్తి చిరునామా వివరంగా వ్రాయాలి. అందువల్ల భవిష్యత్తులో ఉత్తర ప్రత్యుత్తరాలకు వీలవుతుంది. "నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్" (NIF) వెబ్‌సైట్ www.nifindia.orgలో మిగతా వివరాలను పొందవచ్చును.

**ఎంట్రీలను పంపవలసిన చిరునామా :**
National Co-ordinator,
(Scouting and Documentation)
National Innovation Founation,
Satellite Complex, Bunglow No. 1,
Premchand Road, Jodhpur Tekra,
Ahmedabad - Gujarat - 380 015.

**వివరాలకు సంప్రదించండి :**
A.P. State Co-ordinator,
(Scouting and Documentation)
HONEYBEEAP, 102, Vayupuri,
Sainikpuri Post, Hyderabad - 500 094.
Ph.: 040-27118555, Mobile : 98660 01678.
E-mail : honeybeeap@gmail.com